






## ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్రాంతి సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు జిల్లా మంత్రులు డా. డోల శ్రీబాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి కుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజులు శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలియజేసే పల్లెల పండుగగా సంక్రాంతి నిలుస్తుందన్నారు. బంధు మిత్రులు అందరిని కలుసుకుని కనువిందులు చేసే అందరి పండుగ సంక్రాంతి అన్నారు. రైతులకు పంటలు చేతికి వచ్చే కాలం అని, ఆనందాన్ని కుటుంబంతో పంచుకుని సంతోషించే వేడుక సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని, అభివృద్ధి, సంక్షేమంలో ప్రకాశం జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేలా సమిష్టి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

బుధవారం | 14 జనవరి 2026 | పేజీలు 8


## మూడు రోజుల ముచ్చటైన

# పల్లె పండుగ సంక్రాంతి



సాంప్రదాయానికి అర్థం చెప్పే పండుగ. తెలుగువారికి పెద్ద పండగ.. ఎక్కడున్నా అందరూ ఒక్క చోటికి చేరి చేసుకునే పండుగ.. సంక్రాంతి పండుగ. సందడిని తెస్తూ అంబరాన్నంటే విధంగా సంబరాలు చేసుకోమని చెప్పే పండుగ సంక్రాంతి. పంటతల్లి ఇంటికొచ్చే పండుగ.. పదిమంది పంచుకునే ఫలితం. భూమి తల్లి ఇచ్చే భోగభాగ్యాలు.. సంక్రాంతి తెస్తుంది ధాన్యపురాశులు. ఇదీ మూడురోజుల పాటు ముచ్చటగా సందడిగా జరుపుకొనే సంక్రాంతి పండుగ సందర్భం. సంక్రాంతి పండుగకు నెలరోజుల ముందే ఇళ్లల్లో హడావిడి మొదలవుతుంది. మూడురోజుల పండుగను ఆస్వాదించడానికి ఎదురు చూపులు చూస్తారు. సాంప్రదాయాలకు నెలవైన పండుగ. తెలుగువారి సంస్కృతికి అద్దం పట్టే పండుగ. ఏ పండుగకు ఎలాగున్నా.. ఈ పండుగలో సంప్రదాయానికే ప్రాధాన్యత నిస్తారు. భోగి మొదలు ముక్కనుమ వరకు ఇంట్లో సందడే సందడి. కొత్త అల్లుళ్లు.. కొంటె మరదలు కోడి పందాలు.. పిండి వంటలు.. సరదా ఆటలుడ సాంప్రదాయ పనులుడఅన్నీ సంక్రాంతిలో భాగమే. ఇవన్నీ ఒకెత్తైతే డూడూ బసవన్నలు, హరిదాసుల రాకలు ఊరికి దేవుళ్ల రూపంలో అతిధులొచ్చినట్లుగా తెలుగువారు భావించే సమయం.

6 లో...



**భోగి మంటల్లో పాతబాధలు భస్మం**

**సంక్రాంతి సంబరాల్లో కొత్త ఆశల అంకురం**

**కనుమ కాపరుల కదలి సాంప్రదాయం**




## డిజేఆర్ ట్రస్ట్ సంక్రాంతి సంబరాలు ప్రారంభం

మినీ స్టేడియంలో తొలి రోజు పండుగ వాతావరణం

8 లో...

## వైభవంగా తిరుమంజన సేవ

స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి శిద్దా దంపతులు

8 లో...



## నాణ్యమైన విద్యుత్తు అందించాలి

**వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు విషయంలో నిర్లక్ష్యం వీడాలి**

**విద్యుత్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి**

**ఏపిసిపిడిసిఎల్ ఛైర్మన్ ఎండి పి.పుల్లారావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి సూచించారు. మంగళవారం ఒంగోలులోని విద్యుత్ భవన్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్ఎస్, పిఎం సూర్య ఘర్, పీఎం కుసుం పురోగతి మీద వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, స్మార్ట్ మీటర్ల గురించి, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, విద్యుత్ కలెక్షన్లు, బకాయిలు మీద సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో మిగతా 6లో




## ఏఐతో జనగణనకు

# గ్రీన్‌సిగ్నల్

**కాగితాల స్థానంలో టెక్నాలజీ జనగణనలో చారిత్రక మార్పు**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జియో మ్యాపింగ్‌తో దేశంలోనే తొలిసారి ఆధునిక జనగణన**




**జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై తుది నిర్ణయాలు**

**పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలపై కేంద్రం సమీక్ష**

**గ్రామీణ, పట్టణ విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలు**

6 లో...

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు**

**రూ.42 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి స్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**

టంగుటూరు, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మంగళవారం కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు మండల కేంద్రంలో సుమారు 42 లక్షలతో నిర్మించిన రోడ్లు, సైడు కాలువలను మారిటైం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా 6లో



# 15వ శతాబ్దం నాటి తామ్ర శాసనాలను పరిశీలించిన కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

1404 వ సంవత్సరం నాటి తామ్ర శాసనాలు. ఆనాడు సూర్యగ్రహణం సందర్భంగా పొన్నపల్లి అగ్రహారాన్ని పెదకో మటి వేమారెడ్డి బ్రాహ్మణులకు దానం చేస్తూ వీటిని వెలువరించారనిపొన్నపల్లి విద్యాభాస్కర్ ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డా.పి సి సాయిబాబు జిల్లా కలెక్టర్ కు వివరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు 1404 వ సంవత్సరం నాటి తామ్ర శాసనాలు ఆనాడు సూర్యగ్రహణం సందర్భంగా పొన్నపల్లి అగ్రహారాన్ని పెదకోమటి వేమారెడ్డి



బ్రాహ్మణులకు దానం చేసిన తామ్ర శాసనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బాపట్ల ప్రాంతమంతాకూడా 15వ శతాబ్దంలో వెలనాడుగా కొండవీడు రెడ్డి రాజుల సంస్థానం కింద ఉండేది. కొండవీడు ప్రభువైన పెద కోమటి వేమారెడ్డి చెరుకుపల్లి మండలంలోని పొన్నపల్లి అగ్రహారాన్ని నాటి బ్రాహ్మణులకు, పండితులకు దానం చేశారు. ఈ సందర్భంగా తామ్ర శాసనాలను వెలువరించారు. చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామంలో పొన్నపల్లి విద్యా భాస్కర్ పూర్వీకులు 15వ శతాబ్దం నాటి వీటిని భద్రపరిచారు. ఇవి తెలుగు, సంస్కృత భాషలలో లిఖించబడి ఉన్నాయని, వీటి రచయిత శ్రీ నాథుడు కావడం విశేషం. కార్యక్రమంలో పొన్నపల్లి గ్రామస్తులు పి. వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గూడవల్లి గ్రామంలో గౌడ సంఘం వారు ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం వారు మాట్లాడుతూ మన సాంప్రదాయాలను, సంస్కృతిని రాబోయే తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతోనే సంక్రాతి సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. యువత ఉత్సాహంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునే విధంగా, ముగ్గులు పోటీలు,తాడు లాగుట, తొక్కుడు బిళ్ళ, ఏడు పెంకుల ఆట, కుర్చీలాట, కర్ర సాము, గాలిపటాల, లెమన్ అండ్ స్పూన్, ఆటలతో ఎంతో ఉత్సాహంగా పోటీలు జరిగాయి. అనంతరం పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాయన కృష్ణారావు, వీరంకి బుల్లయ్య, పరిస శ్రీనివాసరావు, రాయన రామారావు,వీరంకి రాంబాబు,రాయన రాంబాబు,దాసరి వెంకటరత్నం ,వీరంకి సాంబశివరావు,కేసన్న సత్యనారాయణ,వీరంకి వెంకట శివ, పాగోలు కోటేశ్వరరావు,ఉయ్యూరు సుబ్బారావు, రాయన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో నిర్వహించిన రీ సర్వే రికార్డులను, నూతనంగా రూపొందించిన పట్టాదారు పాసుపుస్తకాల వివరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. మంగళవారం ఆయన స్థానిక మండల తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం రికార్డు రూం, విఆర్ఓ రూం, కంప్యూటర్ రూం, మీసేవా కేంద్రాన్ని పరిశీలించి సిబ్బంది పనితీరును మండల తహశీల్దారు జి. నాంచారయ్యను అడిగి తెలుసుకున్నారు. కొల్లూరు మండలానికి చెందిన బాధితురాలి నుంచి భూసమస్య అర్జీ స్వీకరించి, వెంటనే సమస్య పరిష్కరించాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మిని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దారు మోహనరావు, రేపల్లె రూరల్ సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ భార్గవ్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెదుళ్ళపల్లి-కావూరి వారి పాలెం రోడ్డుపక్కన ఒక వ్యక్తి అనారోగ్యంగా ఇబ్బంది పడుతుండగా, మార్గమధ్యంలో వెళ్లే వ్యక్తి 108 అంబులెన్స్‌కు కాల్ చేసి ఆ వ్యక్తిని బాపట్ల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినాడు. మృతుడి మృతుడి వివరాలు తెలియ రాలేదు. గుర్తింపు వివరాలు సుమారు50 సంవత్సరాలు,లుంగీ కట్టుకుని, నీలం కలర్ చొక్కా వేసుకుని ఉన్నాడు. మృతదేహం బాపట్ల ఏరియా హాస్పిటల్ మార్చురీ నందు ఉన్నది. ఈ వ్యక్తిని గుర్తించే వారు లేదా ఇతని బంధువుల వివరాలు తెలిసిన వారు వెంటనే వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరడమైనది. సెల్,9440900869 ఎస్సై వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్



## ప్రశాంత్ మృతదేహానికి నివాళిలర్పించిన అన్నం

బాపట్ల, మేజర్‌న్యూస్: విశాలాంధ్ర బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత్ రాజు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడంతో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండగనాడు దక్షిణాయణంలో తాము ఎదుర్కొన్న కష్టాలు, బాధలను భోగిమంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణంలో భోగిమంటల వెలుగులలో భోగభాగ్యాలను ప్రసాదించమని ప్రజలు ప్రార్థిస్తారని మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. ఇండ్ల ముందు రంగు రంగు ముగ్గులతో, గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతూ, హరిదాసు హరినామ కీర్తనలతో ప్రజ లను భక్తి మార్గంలోకి మరలుస్తారని ఏరువా మల్లికార్జున్రెడ్డి తెలిపారు. కనుమ పండుగ రోజున పంటలు చేతికి అందడంతో తమకు సహాయపడిన పశు పక్షాదులను పూజిస్తారని, కనుమ రోజు రథము ముగ్గులను సూర్యగమ నానికి సంకేతముగా వేస్తారని, పెద్దలకు, పోతురాజులకు మొక్కులు జాతరలు చెల్లించి కమ్మని కనుమును ప్రజలందరూ, కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## జూద క్రీడలు వద్దు సాంప్రదాయ క్రీడలు ముద్దు



రేపల్లె, మేజర్‌న్యూస్: సంక్రాంతి వేళ జాగ్రత్త ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ సురేష్ బాబు సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడి పందాలు నిర్వ హించరాదు జూదం ఆడరాదు అని తెలిపారు. సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లే ప్రజలు మీ ఇంటిలో ఎలాంటి విలువైన వస్తువులు పెట్టుకోరాదని తెలిపారు. బంగారం,నగదు ఉంటే బ్యాంకులో భద్రపరుచుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని మానిటరింగ్ చేసుకుంటూ ఉండాలని తెలిపారు. ఇంటికి తాళం వేసినప్పుడు తాళం కనబడకుండా కర్టన్ ఏర్పాటు చేసుకో వాలన్నారు. ఇంటి ప్రాం గణంలో రాత్రులు లైట్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రయాణం చేసే సమయంలో రైల్వేస్టేషన్, బస్టాండ్లలో ఉన్నప్పుడు బంగారం, నగదు,మొబైల్స్ మీ వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ప్రయాణం చేసేటప్పుడు మహిళలు మెడలో విలువైన బంగారం వేసుకోరాదని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ పెట్టుకోవాలని కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.

## నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యమా సంజయ్ ఆధ్వర్యం లో నూతన సంవత్సర క్యాలండర్ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ షెడ్యూల్ కులాల సంఘం మీ హక్కులు మీ అభివృద్ధి కి ఉపయోగ పరచుకోవాలి వీటి ద్వారా బడుగు బలహీన ప్రజలు వారి ఆర్థిక, జీవన విధానాన్ని పెంచుకునేందుకు అవకాశాలు అందిపుచ్చు కోవాలి అని తెలిపారు ఆనంతరం సంఘం సభ్యులు రాచర్ల మండల నాయకులు ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు వీరితోపాటు అంబవరం శ్రీనివాస్ రెడ్డి, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నల్లబోతుల అశ్విన్ , గోనా చెన్నకేశవులు, శ్రీనివాసులు, తహర్ బాషా, గిద్దలూరు మాల సంఘం మండల అధ్యక్షుడు పరదేశి శ్రీనివాసులు, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, దివాకర్, ఆంజనేయులు, రాబర్ట్, రంగసాయి, గుర్రం డానియేలు, గుర్రాల చంద్ర శేఖర్, వర ప్రసాద్, ఏలియా, రజిని బాబు, ప్రసాద్ తదితరులు డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## అదృశ్యమైన ఐలవరం నివాసి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన ఊసరపు కోటేశ్వరరావు ఈనెల 8వ తేదీన అదృశ్యమయ్యాడని ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటేశ్వరరావు వయసు 70 సంవత్సరాలు, ఇంట్లోంచి వెళ్ళేటప్పుడు తెలుపు రంగు చొక్కా ,గళ్ళ లుంగి ధరించాడు. కర్ర పోటు మీద నడుస్తాడని వారు తెలిపారు. కోటేశ్వరరావు ఆచూకీ తెలిసినవారు భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లకు తెలియపరచాలని వారు కోరారు.



## ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ను కలిసిన పాస్టర్స్ యూనియన్ నాయకులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణంలో యర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపిన దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ కమిటి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్, గౌరవ అధ్యక్షులు సింగ. ఏసు దానము, ఉపాధ్యక్షులు చాట్ల యిర్మీయా, సెక్రటరీ మేడిపల్లి అశోక్ కుమార్, ట్రెజరరీ యలకపాటి రంజిత్ రాజు, నియోజకవర్గ యూనియన్ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య, సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్, ప్రేమన్న తదితర పాస్టర్లు పాల్గొనడం జరిగింది.

## జనసేన మండల అధ్యక్షుడికి పిహెచ్‌డి



వేటపాలెం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ వేటపాలెం మం డల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయ నకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవతో పాటు విద్యా రంగంలోనూ సాధించిన ఈ విజయం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. చీరాల నియోజకవర్గం జనసేన పార్టీ తరపున శుభాభినందనలు తెలిపారు.



## పోలేరమ్మతల్లికి సివిల్ జడ్జి పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల పంచాయతీ చింతలపాలెం గ్రామంలోని శ్రీపోలేరమ్మతల్లికి గ్రామానికి చెందిన గుంటూరుజిల్లా పొన్నూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి, విజయవాడ శ్రీచైతన్య విద్యాసంస్థల ఎజియం పెనుబాకుల రామకృష్ణ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి రుక్మిణి రామకృష్ణ దంపతులు అమ్మవారిని పట్టువస్త్రాలు పసుపు కుంకుమ పూలమాలలతో అలంకరణ చేసి పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సివిల్ జడ్జి రుక్మిణి గ్రామానికి చెందిన అరివేముల పంచాయతీ మాజీసర్పంచ్ పెనుబాకుల వెంకటయ్య కోడలు కావడం గమనార్హం. కార్యక్రమ ంలో మాజీసర్పంచ్ పెనుబాకుల వెంకటయ్య, జడ్జి దంపతులు పలువురు కుటుంబసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సింగయ్యచౌదరి విగ్రహావిష్కరణ



కొరిశపాడు, మేజర్‌న్యూస్:రావినూతల సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రస్థాయిలో నిలిపిన వ్యక్తి సింగయ్య చౌదరి అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని అందరూ ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. రావినూతల సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కారసాల సింగయ్య చౌదరి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 20 సంవత్సరాల పాటు సొసైటీ అధ్యక్షులుగా పనిచేయటం మామూలు విషయం కాదని రావినూతల సొసైటీని రాష్ట్రస్థాయిలో నిలబెట్టారని తెలిపారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ గ్రామంలోని పాఠశాల నుండి ఎంతోమంది దేశ విదేశాల్లో స్థిరపడటం జరిగిందని, ఆయా గ్రామాల్లోని విద్యార్థులు పాఠశాలకు నడచి వెళ్ళటాన్ని గుర్తించి దాతల సహకారంతో సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. సినీ నటులు రఘుబాబు మాట్లాడుతూ రావినూతల సొసైటీ అంటేనే . సింగయ్య చౌదరి అని సింగయ్య చౌదరి అంటే సొసైటీ అని ఆయన విగ్రహం ఏర్పాటు చేయటం గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పూనాటి వెంకట్రావు, సింగయ్య చౌదరి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గ్రామీణ ఉపాధి హామీ చట్ట పునరుద్ధరణకు ఉద్యమం

**18 నుంచి 21 ఇంటింటి ప్రచారాన్ని జయప్రదం చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ఉపాధి హామీ చట్ట పునరుద్ధరణకు ఉద్యమం చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం ఒంగోలు సుందరయ్య భవన్‌లో ఉపాధి హామీ చట్ట పునరుద్ధరణ కోరుతూ రూపొందించిన పోస్టర్‌ను ఆ పార్టీ జిల్లా నాయకులు ఆవిష్కరించారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన 2025 కొత్త గ్రామీణ ఉపాధి చట్టం పేదల పని హక్కును హరించి కార్పొరేట్లకు దోహదపడే విధంగా ఉందని సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు విమర్శిం చారు. 2005 మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ కూలీలకు పని భరోసా, మహిళలకు సమాన వేతనం, వలసల తగ్గింపు సాధ్యమైందని తెలిపారు. జాబ్‌కార్డుల రద్దు, ఆధార్–కేవైసీ పేరుతో కోట్లాది మంది కూలీలను పనుల నుంచి కుదించే ప్రక్రియను ఖండించారు. ఈ నేపథ్యంలో 2005 చట్టాన్ని పునరుద్ధరించి 2025 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 18 నుంచి 21 వరకు గ్రామగ్రామాన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఉద్యమాన్ని కూలీలు, రైతులు, యువత, మహిళలు భాగస్వాములై జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు జి.వి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బి. రఘురామ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ముందస్తు సంక్రాంతి సందడి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు బేబిరాణి, సుజాత, హెప్సీబాల ఆధ్వర్యంలో ఆయా కేంద్రాలను పండుగ వేదికలుగా మార్చారు. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కనువిందు చేసిన ముగ్గుల హరివిల్లు పండుగ వాతావరణం ప్రతిబింబించేలా అంగన్వాడీ కేంద్రాల ముంగిట కార్యకర్తలు, ఆయా కేంద్రాల పరిధిలోని మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు అందరినీ కట్టుకున్నాయి. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోనే కార్యకర్తలు ఎంతో బాధ్యతగా, ఉత్సాహంగా ఈ వేడుకలను నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు చిన్నారుల మానసిక వికాసానికి, సంప్రదాయాల పట్ల అవగాహనకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని కార్యకర్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అత్యున్నత స్థాయి లక్ష్యాలను సాధించాలి



బల్లికురవ, మేజర్‌న్యూస్: అత్యున్నత స్థాయి లక్ష్యాలను అందుకోవాలంటే విద్యార్థులు కష్టమైనా ఇష్టంగా చదవటం నేర్చుకోవాలని నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే రీజనల్ ఇంచార్జ్ కృష్ణారావు అన్నారు.మంగళవారం మండలంలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో పాఠశాల స్థాయిలో 1వ, 2వ ర్యాంకులు సాధించిన ఇద్దరు విద్యార్థులు మాదాల హేమ స్రవంతి,కంబాల నాగసాయి చరణ్ తేజ్,బొంతు అక్షయలకు ప్రోత్సాహకర బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ.10వేల ప్రోత్సాహకర బహుమతిని అందజేశారు.క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ప్రతి రంగంలోనూ విశేష ప్రతిభ కనబరిచిన వారికి తమ వంతు చేయూతగా ప్రోత్సాహకర బహు మతులు అన్న చేయటం ఆనవాయితీగా వస్తుందన్నారు. .ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు, ప్రాజెక్టు ఇన్చార్జి శ్రీకాంత్ బాబు, ప్రసాద్, రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల అధ్యాపక బృందం, గ్రామ ప్రముఖులు విద్యార్థులకు తమ ఆశీస్సులు అందజేశారు.



## దళిత సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలి: జూలియన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు అంబేద్కర్ గ్రంథాలయంలో దళిత మహాసభ ఆధ్వర్యంలో దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ముఖ్య అతిదులుగా పాల్గొన్న దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతగా వున్న చంద్రబాబు 29 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశారని, వాటిని అమలు చేయాలని గత ప్రభుత్వంపై పోరాటం చేసిన వారు నేటి ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు కావస్తున్నా వక్క పథకం తీయక పోవడం, మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్‌లకు వక్క రూపాయి ఇవ్వకపోడం, దళితుల పట్ల వారి ప్రేమ ఏపాటిదో అర్ధ మగుచున్నదని, తక్షణమే సంక్షేమ పథకాలు, నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో దళిత సీనియర్ నాయకులు కురుగుంట్ల వెంకటేశ్వర్లు, లక్కెపోగు వెంకటరావు, ఏరిచర్ల సాంయేల్ జాన్ పాలేటి శ్రీనివాస రావు, వేమా బాలకోటి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా పనిచేస్తున్న టీ విజయమ్మ ను కొత్తగా వీధుల్లో చేరినమేస్త్రి కొత్తపల్లి సాయిబాబు హీనమైన పదజాలంతో మాట్లాడి, అక్రమంగా కేసు బనాయించి నారు, అధికారులు విచారణ జరపకుండా ఆమెను విధులు నుండి తొలగించడం సరైనది కాదని మునిసిపల్ అధికారుల పక్షపాత ధోరణి నిరసిస్తూ చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పాటి బండ్ల పద్మ మాట్లాడుతూ విజయమ్మ ను వెంటనే వీధిలోకి తీసుకోవాలని అధికారులు పక్షవాత ధోరణి విడనాడాలని ప్రభుత్వం గత సమ్మె కాలపు ఒప్పందాలను, కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాలేటి ఏడుకొండలు, జడ పిచ్చియ్య, ఏలేష, గోవిందు కోటేశ్వరావు, అరుణ,డి వెంకటేశ్వర్లు,సామేలు కార్మికులు పాల్గొన్నారు

## సంక్రాంతి శుభాకాంక్షలు

**బిజెపి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధానకార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి**



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఈ క్రొత్త సంవత్సరంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ రైతులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు నూతన సంవత్సర వెలుగులతోవి, సుఖ సంతోషాలు, భోగభాగ్యాలతో సిరి సంపదలు భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులతోబిజెపి. నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.




## అదునాతన వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు

పంగులూరు, మేజర్‌న్యూస్: ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం పొందచ్చని మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండ మూరు, జనకవరం గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లా డుతూ అధునాతన పద్ధతులను రైతులు ఉపయోగించాలని కోరారు. ఈ సమావేశాలు బాచిన హరిబాబు, తల్లపునేని ఆంజనేయులు, కొండమూరు గ్రామ రెవెన్యూ అధికారి రవి, వ్యవసాయ సహాయకులు మస్తాన్ , రైతులు పాల్గొన్నారు.

## అమెరికాలో యువకుని అదృశ్యం

**ఆందోళనలో తల్లిదండ్రులు**



నంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు గ్రామానికి చెందిన కారసాని లక్ష్మారెడ్డి పద్మల కుమారుడైన హరికృష్ణ రెడ్డి అమెరికాలో ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లి ఉద్యోగ అన్వేషణలో ఉండగా డిసెంబర్ 31వ తేదీ నుండి యువకుని ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో అమెరికాలోని అతని మిత్రులకు బంధువులకు ఎటువంటి సమాచారం లేకపోవడంతో సంతమాగు లూరులోని కారసాని లక్ష్మారెడ్డి పద్మల కుటుంబంలో ఆందోళన నెలకొంది డిసెంబర్ 22వ తేదీన అమెరికాలోని అలస్కా రాష్ట్రంలో డెనాలి ప్రాంతంలో టూర్కు వెల్లినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 31వ తేదీ వరకు తల్లిదండ్రులతో బంధువులతో స్నేహితులతో ఫోన్లో అందుబాటులో ఉన్నట్లు తెలిసింది. డిసెంబర్ 31వ తేదీ లాడ్జి ఖాళీ చేసి బయటకు వచ్చినట్లు తెలిసింది ఆనాటి నుండి ఇప్పటివరకు కూడా ఫోను స్విచ్ ఆఫ్ కావడం మిత్రులకు కుటుంబ సభ్యులకు అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. సంతమాగులూరుకు చెందిన మండల టిడిపి అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి ద్వారా విషయం తెలుసు కున్న మంత్రి గొట్టిపాటి రాష్ట్ర ప్రభుత్వ చొరవతో అమె రికాలోని విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి గాలింపు ముమ్మరం చేశారు.

## పండుగ సంబరాలు కుటుంబ సమేతంగా జరుపుకోండి

**సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన పోతిరెడ్డి తిరుపతిరెడ్డి**



పామూరు, మేజర్‌న్యూస్: భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల సందర్భంగా టిడిపి కనిగిరి నియోజకవర్గ సీనియర్ యువ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గ శాసన సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను భోగిమంటల్లో అగ్నికి సమర్పించి రాబోయే ఉత్తరాయణంలో భోగభాగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. సంక్రాంతి రోజున ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు,మ గొబ్బెమ్మలతో పండుగ ఘనతను చూపాలని హరిదాసుల హరినామ కీర్తనలతో ప్రజలను భక్తి మార్గంలోకి మళ్లించాలని పేర్కొన్నారు.

# పాడి పరిశ్రమకు పెద్దపేట వేస్తున్న కూటమి: డాక్టర్ లక్ష్మి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అన్నదాతకు వెన్నుముక పాడి పరిశ్రమని రైతన్నను ప్రోత్సహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ స్థాయిలో రాయితీలు ఇస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం కింద రైతులకు 90 శాతం సబ్సిడీపై మంజూరైన గోకులం షెడ్లను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూరైతుల సంక్షేమం గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ సామాన్య రైతు కూలీల ను ఆదుకునే లక్ష్యంగా పాడిసిన పరిశ్రమను అభివృద్ధి చేసేందుకుప్రభుత్వం ఇలాంటి మంచి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతుందన్నారు. కూటమి ప్రభుత్వ సహకారంతో ప్రతి పల్లెలో గోకులం షెడ్ లో కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పల్లెల్లో ప్రతి కుటుంబంలో ఆర్థిక వెలుగులు నింపాలన్న సంకల్పంతో వ్యవసాయ అనుబంధ పాడి పరిశ్రమల అభివృద్ధి చేసేందుకు సబ్సిడీపై రైతులకు అండగా గోకులం షెడ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని ఆమె వివరించారు. రైతులు వీటిని సక్రమంగా వినియోగించుకొని పాడి పరిశ్రమ అభివృద్ధికి పశువులను, ఆవులను, గొర్రెలను, మేకలను పెంచుకునేం దుకు షెడ్లను వినియోగించు టకోవాలని ఆమె కోరారు. మారెళ్ళ పంచా యతీ పరిధిలోని గంగన్న పాలెంలో డాక్టర్ లక్ష్మీ దంపతు లు తమ సొంత నిధులు సుమారు నాలుగు లక్షల రూపాయలతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఆ వాటర్ ప్లాంట్‌ను డాక్టర్ లక్ష్మీ దంపతులు ప్రారంభించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని డాక్టర్ లక్ష్మీ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మండల మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రామయ్య, శంకరాపురం గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ రాఘవ రెడ్డి, యూనిట్, బూత్ ఇంచార్జులు, వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగు వారందరికీ శుభాకాంక్షలు మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ హృదయ పూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగు వారి సంప్రదాయాలు, వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే ఈ పండుగలు ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, సుఖసంతోషాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. భోగి పాత కష్టాలు తొలగించి కొత్త ఆశలు చిగురింప చేయాలని, సంక్రాంతి రైతులకు సమృద్ధిగా పంటలు అందించాలని, కనుమ గ్రామీణ సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ శుభ సందర్భంగా ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కలగాలని, ప్రతి కుటుంబ జీవితాల్లో విజయాలు, సుభిక్షం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామస్తుల గొంతు తడిపిన ఎమ్మెల్యే

పిట్టలవానిపాలె, మేజర్‌న్యూస్: త్రాగునీటి సమస్యతో బాధపడుతున్న గ్రామస్తులకు మండల అభివృద్ధి నిధులతో ఎమ్మెల్యే వేగేశన చేతుల మీదగా త్రాగునీరు సరఫరా ప్రారంభించారు. సోమవారం మండలంలోని అలకాపురం గ్రామపంచాయతీ నందు తాగునీటి సమస్యకు రూ. 3,40,000 నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించి గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామస్తులకు టాప్ ద్వారా నీటి సరఫరాకు శ్రీకారం చుట్టారు. గ్రామస్థులకు ఎటువంటి సమస్య రాని వ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు దాహార్తిని తీర్చారు. మండల తాసిల్దార్ దూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సిహెచ్ శేఖర్, ఈ ఓ పి ఆర్ డి, ఆర్ ఐ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భాగ్యరాజు, ఇరిగేషన్ ఏఈ విజయ్ బాబు మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అష్ఫల్, తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్ నిజాం,తెలుగుదేశం పార్టీ నాయకులు మంతెన అచ్యుతరామరాజు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పి అంజిరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పి మూర్తి రాజు, మురళీ, శివరామరాజు,సలీం కార్యకర్తలు, కూటమి నాయకులు సంబంధిత శాఖ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## స్వదేశీవస్తువులను వినియోగించాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రతిఒక్కరు స్వదేశంలో మనం తయారు చేసిన వస్తువులను వినియోగించుకుని విదేశీ వస్తువులను బహిష్కరించాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్రమీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ముందుగా ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన జలపాతం వీక్షించి అనంతరం త్రిముఖదుర్గ, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# తెలుగుజాతి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి







వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: తెలుగుజాతి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాతావరణంలో అంగరంగ వైభవంగా ప్రతి కుటుంబం నువ్వు నీ వ్యక్తులు సంక్రాంతి వేడుకలు జరుపుకుంటారన్నారు. మారుతున్న కాలానుగుణంగా సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోతున్నాయని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. వేమూరులో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు సంప్రదాయాలను ఉట్టిపడే రీతిలో నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా చావలి రోడ్డు నుండి ఎడ్ల బండి పై ఊరేగింపుగా పురవేదిక వరకు తోడుకొని వచ్చారు. అనంతరం నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య,వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,డాక్టర్ కనకాల మధుసూధన ప్రసాద్,దొప్పలపూడి సుధాకర్,శివారెడ్డి,గొట్టిపాటి నరహరి,మన్నే పసి,యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కేపీఐ డేటా ఎంట్రీలో గడువు లోపే పూర్తి చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో అన్ని జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి సూచికపై పూర్తిగా దృష్టి సారించి, సంబంధిత సమాచారాన్ని ఆన్‌లైన్ కేపీఐ డ్యాష్‌బోర్డ్‌లో నిర్దేశిత గడువులోగా తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన టైమ్‌లైన్‌ను పాటించని విభాగాధిపతులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సిఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కేపీఐలపై సమగ్ర విశ్లేషణ జరగగా, కొన్ని జిల్లాల్లో డేటా ఎంట్రీలు గడువు లోపల పూర్తికావడం లేదని ముఖ్యమంత్రి సూచించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మొదటి మూడు జిల్లాల్లో బాపట్ల జిల్లా నిలిచేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ఎంటర్ చేసిన డేటా సక్రమంగా ఉందో లేదో సంబంధిత అధికారులు తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సీపీఓ కేపీఐలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సెక్రెటేరియట్ స్థాయి నుంచి జిల్లా, మండల స్థాయిల వరకు ప్రతి లెవెల్‌లో డేటా ఎంట్రీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి నెల 8వ తేదీ లోపుగా కేపీఐ డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్ని విభాగాధిపతులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అన్ని విభాగాధిపతులు, సంబంధిత కేపీఐ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని దర్శిలో మహిళలకు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆటలు ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నారు. దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నేత కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలునిర్వహిస్తున్నారు. ఉదయం 6గంటలకు బోగిమంటలు 6గంటలకు, 10గంటలకు, 2గంటలకు ముగ్గులు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేస్తారు. ముగ్గుల పోటీల్లో గెలు పొందిన వారికీ మొదటి బహుమతి ఫ్రిడ్జ్, రెండవ బహుమతి 43" స్మార్ట్ టీవి, మూడవ బహుమతి వాషింగ్ మిషన్, నాలుగవ బహుమతి టేబుల్ టాప్ గ్రైండర్ బహుమతులుగా అందజే యను న్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వబడు నన్నారు. దర్శి నియోజకవర్గ ప్రజలకు ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడి యాల లలిత్ సాగర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## నియోజకవర్గ అభివృద్ధి, లా అండ్ ఆర్డర్‌పై కలెక్టర్, ఎస్పీలతో ఎమ్మెల్యే భేటీ



చీరాల, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యా లయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఐఏ ఎస్‌ను, అలాగే జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్‌ను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చీరాల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, వివిధ ప్రభుత్వ పథకాల అమలు, శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారాలు అందించా లని ఎమ్మెల్యే సూచించారు. దీనికి స్పందించిన కలెక్టర్, ఎస్పీలు శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని, లా అండ్ ఆర్డర్‌ను పటిష్టంగా కొనసాగిస్తామని తెలిపారు.

# అభివృద్ధి అంటేనే కూటమి ప్రభుత్వం





- 40 లక్షల పనులకు గూడూరి ఎరిక్షన్‌బాబు శ్రీకారం
- వైసీపీ చీకటి పాలన అంతం
- కూటమి ప్రభుత్వంతోనే పల్లెల్లో వెలుగులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో కుంటుపడిన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం యర్రగొండపాలెం మరియు పుల్లలచెరువు మండలాల్లో అభివృద్ధి పనుల జాతర కొనసాగింది. నర్సాయిపాలెం మరియు పిడికిటి వానిపల్లి గ్రామాల్లో మొత్తం రూ.40లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కూటమి ప్రభుత్వ సంకల్పం ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లు గుంతలమయంగా మారి, కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు నరకయాతన అనుభవించారు. పంచాయతీ నిధులను పక్కదారి పట్టించి, గ్రామాలను అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచారు. కానీ, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించారు. నర్సాయి పాలెంలో అభివృద్ధికి అడుగులులి యర్రగొండ పాలెం మండలం నర్సాయిపాలెంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే అభివృద్ధి పనులు పరుగులు తీస్తుండటం శుభపరిణామమని కొనియాడారు. లిపిడికిటివారిపల్లిలో పండుగ వాతావరణంలి పుల్లలచెరువు మండలం పిడికిటివానిపల్లి గ్రామంలో మరో రూ. 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఇక్కడ మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రజల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా కూటమి నాయకులు కలిసికట్టుగా పనిచేస్తున్నారని గోవిందు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చేకూరి సుబ్బారావు,ఎంపిటిసి పెద్దిటి వెంగయ్య,శనగ నారాయణరెడ్డి, పయ్యావుల ప్రసాద్,కాకర్ల కోటయ్య, బోగోలు వెంకట సుబ్బారెడ్డి,గజ్వల్లీ భాస్కరరావు, మేడికొండ అనిల్, మేడికొండ లక్ష్మణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## పలువురు కార్యకర్తలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

కొరిశపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం మండలంలోని పలువురు కార్యకర్తల కుటుంబాన్ని పరమర్శించారు మండలంలోని మాలెంపాటి వారి పాలెం గ్రామానికి చెందిన కొర్రపాటి ప్రభాకర్ ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అదే గ్రామానికి చెందిన మాలంపాటి రాజయ్య అనారోగ్యంతో బాధపడు తుండగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు మండలంలోని కుర్రవాణి పాలెం గ్రామానికి చెందిన కొండ్రు శ్రీనివాసరావు మాతృమూర్తి జానకమ్మ ఇటీవల కాలం చేయగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివా సులురెడ్డి నేడు పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 7గంటలకు ఒంగోలులో మినీ స్టేడియంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించు మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

## ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు

### జేసి గోపాలకృష్ణ గ్యాస్ ఏజెన్సీలకు హెచ్చరిక



ఒంగోలు, మేజర్ న్యూస్ : ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌పై సంబంధిత గ్యాస్ ఏజెన్సీలతో జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాల కృష్ణ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఐవిఆర్ఎస్ సర్వే ఫీడ్ బ్యాక్ నందు గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్ ప్రవర్తన బాగులేదని, రశీదులకు మించి డబ్బులు ఎక్కువగా వసూళ్ళు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై చర్చించారు. ఇకపై ఫిర్యాదులు అందితే గ్యాస్ ఏజెన్సీలపై చట్టపరమైన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి యస్. పద్మశ్రీ, సహాయ పౌరసరఫరాల అధికారి డి.అంకయ్య, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని గ్యాస్ ఏజెన్సీ యాజమానులు పాల్గొన్నారు.

# ఫలించిన గొట్టిపాటి లక్ష్మి కృషి





- నిండిన చెరువులు పెరిగిన భూగర్భ జలాలు
- ఆనందంలో ముండ్లమూరు అద్దంకి మండలాల రైతులు
- డాక్టర్ లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మోదపల్లి మేజర్ కాలువ పరిధిలో చివరి భూములకు సాగునీరు అందడంతో కంది పంట విరుగ్గాసింది. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి పంటలు ఎండుముఖం పెట్టాయని పెట్టిన పెట్టుబడులు పైసా కాడ రావని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్.ఎస్‌పి అధికారులు నీటి సంఘాల కమిటీలతో మాట్లాడి చివరి భూములకు కూడా సాగునీరు అందించారు. సకాలంలో కంది పైరుకు నీరందడంతో ఇరగదీసింది. ఎకరాకు ఏడు గంటల నుండి పదికింటాల వరకు దిగుబడులు వస్తాయని రైతులు ఆనందోత్సాహంతో తెలిపారు. సాగర్ నీటితో కాలువ పరిధిలోని చెరువులను నీటితో నింపటంతో భూగర్భ జలాలు మెండుగా పెరిగాయి. కంది బర్లీ పొగాకు బ్యారన్ పొగాకు సాగు చేసిన రైతులు నీటి తడులు కట్టడంతో అధిక దిగుబడులు వస్తాయని అన్నదాతలు అంటున్నారు ముండ్లమూరు మండలంతో పాటు అద్దంకి మండలంలోని కుంకుపాడు రాళ్లపల్లి మోదపల్లి గ్రామాలకు కూడా సాగునీరు చేరడంతో రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. పోయినట్టు అయితే తీవ్ర నష్టాలు పాలు అయ్యేవాళ్ళ మని రైతులు తెలిపారు. ముండ్లమూరు మండలంలో మంగళవారం డాక్టర్ లక్ష్మీ పర్యటించారు ఈ సందర్భంగా రైతులు డాక్టర్ లక్ష్మీ దంపతులతో పాటు టిడిపి నాయకులు తమ పొలాల్లో తీసుకెళ్లి పండిన కంది పంటను చూపించి ఆనందం వ్యక్తం చేశారు సకాలంలో పైర్లకు నీటి తడులను అందించి పంటలను దిగి పంటలను కాపాడి అతికి దిగిబడులు అధిక దిగుబడులు వచ్చే విధంగా కృషి చేసిన డాక్టర్ లక్ష్మీ దంపతుల మేలును ఎన్నటికీ మర్చిపోలేమని,గత 15 సంవత్సరాల నుండి ఈ కాలవకు ఏనాడు నీరు రాలేదని రైతులు తెలిపారు.

# మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు









సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నివర్గాల ప్రజలకు ప్రజాప్రతినిధులకు నాయకులకు ప్రతిఒక్కరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా ప్రత్యేక శుభా కాంక్షలు తెలువుతున్నట్లు ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ మాల కొండయ్య, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సీనియర్ నేత మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగువారు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని పాడిపంటల సిరులు కలిగి తెలుగు సంప్రదాయాలు సంస్కృతికి అద్దంపట్టేలా ఇండ్ల ముందు రంగురంగు ముగ్గులతో అలంకరణ చేసి ఉత్సాహంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల్లో నూతన వెలుగులు నింపి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ప్రతిఒక్కరికి హృదయపూర్వక సంక్రాంతి శు భాకాంక్షలు ముందుగా తెలుపుతున్నట్లు యన్.సి.మాల కొండయ్య, బొబ్బూరి రమేష్, బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు.

# నేటి నుంచి కోనపల్లె తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలు

## ఈనెల 14 నుంచి 18 వరకు నిర్వహణ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం అటవీ ప్రాంత గ్రామంలో ఉన్నటు వంటి కోనపల్లె తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సన్నద్ధమయ్యారు. సంక్రాంతి మొదటి రోజైన భోగి పండుగతో ప్రారంభమయ్య బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తారు. తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలను ప్రతి ఏడాది గిద్దలూరు నియోజకవర్గం లోనే అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈనెల 14వ తేదీ భోగి పండుగ రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు వేద పండితులు భోగి ఉత్సవంతో ప్రారంభమవుతుందని తెలిపారు. 14వ తేదీ పగలు భోగి ఉత్సవం అనంత వాహనం, 15వ తేదీ స్వామివారు పగలు గజవాహనంపై రాత్రి గరుడ వాహనంపై ఊరేగుతారన్నారు. 16వ తేదీ పగలు శేష వాహనం రాత్రికి ఆహ్వానంపై స్వామివారు గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేరోజు రాత్రి 108 అడుగుల విద్యుత్ ప్రభను ఏర్పాటు చేసి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. 17వ తేదీ స్వామివారి రథోత్సవం, 18వ తేదీ సోమవారం వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు ఆ గ్రామానికి చెందినవారు, మరియు ఇతర ప్రాంతాలకు చెందిన వారు బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు కోనపల్లికు చేరుకుంటారు. 16వ తేదీ నంద్యాల కు చెందిన జాబిల్లి మెడికల్ స్టోర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు డాక్టర్లు పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించి అవసరమైన వారికి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. కావున భక్తులు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీని నిర్వాహకులు కోరారు. 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మధ్యాహ్నం సాయంత్రం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.






## ఏఐతో జనగణనకు గ్రీన్‌సిగ్నల్

సూర్యప్రతినిధి, ఒంగోలు : పదేళ్లకొకసారి నిర్వహించే జనాభా గణన ఈసారి పూర్తిగా భిన్నంగా ఉండనుంది. మానవ లెక్కింపు పై ఆధారపడే సంప్రదాయ విధానానికి బదులుగా, టెక్నాలజీ ఆధారిత డేటా సేకరణకు ప్రభుత్వం అడుగులు వేసింది. పైలట్ ప్రాజెక్ట్ ద్వారా పొందిన అనుభవాన్ని పునాది చేసుకుని, డేటా ఖచ్చితత్వం, పారదర్శకత, వేగం పెంచేలా పూర్తి స్థాయి జనగణనకు ముందస్తు చర్యలు చేపడుతోంది. ఏఐ, జియో మ్యాపింగ్ ఆధారిత జనగణనలో పాలనా సరిహద్దులు ఖచ్చితత్వమే ప్రధాన ఆధారం. అందుకే కొత్తగా ఏర్పడిన జిల్లాలు, విభజించిన డివిజన్లు పునర్వ్యవస్థీకరించిన మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డులు వీటి సరిహద్దులను స్పష్టంగా గుర్తించి, వాటికి సంబంధించిన డిజిటల్ మ్యాప్‌లను కేంద్రానికి పంపాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని ఎంపిక చేసిన ప్రాంతాల్లో నిర్వహించిన పైలట్ జనగణనలో డేటా సేకరణ వేగం, డూప్లికేషన్ తగ్గింపు,లోపాల గుర్తింపు ఫీల్డ్ స్థాయి సమస్యలు, పై కేంద్రం ప్రత్యేకంగా అధ్యయనం చేసింది. ఈ అనుభవాల ఆధారంగా పూర్తిస్థాయి జనగణన విధానాలపై పలు సూచనలు సిద్ధం చేసింది.

**గ్రామీణ ప్రాంతాల్లో విధానం**

గ్రామాల సరిహద్దులు జియో మ్యాపింగ్‌తో ఫిక్స్ చేసి, ప్రతి ఇంటికి యూనిక్ ఐడెంటిఫికేషన్ మొబైల్ యాప్ ద్వారా రియల్ టైమ్ డేటా ఎంట్రీ, ఫీల్డ్ సిబ్బందికి టెక్నాలజీ శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ వార్డుల డిజిటల్ మ్యాపింగ్, అపార్ట్‌మెంట్లు, లేఅవుట్లకు బ్లాక్-వైజ్ కోడింగ్ జనసాంద్రత అధిక ప్రాంతాల్లో ప్రత్యేక టీమ్‌లు డేటా క్రాస్ వెరిఫికేషన్‌కు ఏఐ వినియోగించనున్నారు.

**టెక్నాలజీతో లాభాలు**

ప్రభుత్వ వర్గాల ప్రకారం ఈ ఆధునిక జనగణన ద్వారా తప్పిదాల శాతం గణనీయంగా తగ్గనుంది. పాలనా ప్రణాళికలు మరింత ఖచ్చితంగా రూపొందించవచ్చు సంక్షేమ పథకాల అమలుకు నమ్మదగిన డేటా లభించనుంది. మొత్తంగా చూస్తే, జనాభా గణనను కేవలం లెక్కల ప్రక్రియగా కాకుండా, పాలనా వ్యవస్థను భవిష్యత్తుకు సిద్ధం చేసే కీలక సాధనంగా ప్రభుత్వం భావిస్తోంది. మ్యాప్‌లకు ఈనెల 20వ తేదీ డెడ్‌లైన్‌తో రాష్ట్రాలు, జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. ఏఐతో జరగనున్న ఈ జనగణనడపాలన దిశనే మార్చే శక్తిగా మారనుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి** మంత్రి స్వామి మట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్లు అప్పు వడ్డీలు కడుతూ కూడా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా వచ్చే సంక్రాంతి కల్లా ఇచ్చిన హామీలలో బాగంగా ప్రతి గ్రామంలో కనీసం 70 శాతం హామీలు అమలు చేస్తామని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ కల్లా మూడు పోర్టులు పూర్తి చేసుకోబోతున్నామని తెలిపారు. రామాయపట్నం పోర్టు జిల్లాకు ఒక వరమని దీని ద్వారా చాలా మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు.



**స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ**

అనంతరం మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్వామి టంగుటూరులోని టిటిడి కళ్యాణ మండపం రోడ్డు లో నూతనంగా నామకరణం చేసిన 'వివేకానంద మార్గ్'లో విగ్రహాన్ని మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల ముచ్చటైన పల్లె పండుగ సంక్రాంతి

సూర్యప్రతినిధి, ఒంగోలు

చెరుకు తీపి, కొత్త బియ్యం వాసన, ఆవుల గంటల మోగుడుడఇవన్నీ కలసి సంక్రాంతి పండుగకు మరోసారి గ్రామీణ జీవనానికి ప్రాణం పోశాయి. రైతుల కష్టానికి ప్రతిఫలంగా వచ్చిన పంటలతో ఇళ్లన్నీ ఆనందంతో నిండిపోయాయి. పట్టణాల నుంచి పల్లెలకు జనాలు పరుగులు తీయడంతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. చలి పొద్దులో మంటల వేడిఇంటి ముందున ముగ్గుల అందండహరిదాసుల కీర్తనలు.. పొలాల్లో బంగారు పంటల మెరుపుడ భోగి నుంచి కనుమ వరకూ మూడు రోజుల పాటు పల్లెటూర్లలో జీవితం పండుగగా మారుతుంది. సంక్రాంతి అనేది కేవలం క్యాలెండర్‌లోని తేదీ కాదుడఅది రైతు గుండెకు నడిచే పండుగ, గ్రామీణ జీవనానికి ఊపిరి. పల్లెల్లో మట్టివాసనడ ఇంటింటా గొబ్బెమ్మల చిరునవ్వులుడ పొలాల్లో పంటల పండుగడభోగి నుంచి కనుమ వరకూ మూడు రోజుల పాటు పల్లెటూర్లలో జీవితం ఉత్సవమవుతుంది. సంక్రాంతి అంటే ఓ పండుగ కాదుడఅది రైతు జీవితానికి ప్రతిబింబం, గ్రామీణ సంస్కృతికి ప్రతిరూపం సంక్రాంతి పండుగ. ఉమ్మడి ప్రకాశం జిల్లా అంతటా పల్లెలకు పండుగ వెలుగులు నింపింది. నగరాల హడావుడిని వదిలి స్వగ్రామాలకు చేరుకున్న కుటుంబాలతో గ్రామాలు మళ్లీ ఊపిరి పీల్చుకున్నాయి.

సంక్రాంతి సంబరాలకు తొలి అడుగు భోగి. తెల్లవారుజామునే పల్లెల్లో భోగి మంటలు వెలుగు తాయి. ప్రతి మంట వెనుక ఓ ఆశ ఉంటుంది. పాత గడ్డలు, పగిలిన వస్తువులు మాత్రమే కాదుడపంటలపై వేసిన అప్పులు, కష్టాలు, కన్నీళ్లూ ఆ మంటల్లో కలిసిపోతాయని రైతు నమ్మకం. ఇళ్ల ముందు అందమైన ముగ్గులు, వాటిపై గొబ్బెమ్మలు-హరిదాసుల కీర్తనలు..పిల్లల చేతుల్లో నువ్వు లుండలు, చెరకు ముక్కలుడ అమ్మల చేతుల నుంచి వచ్చే నెయ్యి వాసన పల్లెను పరిమళింపజేస్తుంది. భోగి అంటే శుభ్రత, శుద్ధి, శుభారంభం. భోగి తర్వాత వచ్చే రోజు సంక్రాంతి. రైతు జీవితంలో ఇదే అత్యంత గొప్ప రోజు. సూర్య భగవానుడికి పంటల తొలి ఫలాన్ని అర్పించి, భూమికి కృతజ్ఞతలు చెప్పే రోజు. కొత్త బియ్యంతో వండిన పొంగలి, పులిహోర, అరిసెలు, గారెలుడఇంటింటా విందు. పల్లె మొత్తం ఒక పెద్ద కుటుంబంలా మారుతుంది. గంగిరెద్దుల నాట్యం, హరిదాసుల



కీర్తనలు, డప్పుల మోత సంక్రాంతి రోజున పల్లెలో ప్రతి గడప పండుగే. పొలాల్లో నిలబడి రైతు తన పంటను చూసి గర్వంగా నిలుస్తాడు. ఏడాది కష్టం ఫలించిన ఆనందం ఆ చిరునవ్వులో కనిపిస్తుంది. పిల్లల పండుగ గాలిపటాల పండుగ.. సంక్రాంతి అంటే పిల్లల ప్రపంచం.ఆకాశమంతా రంగురంగుల గాలిపటాలు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పిల్లలే. గాలిపటాలు ఎగరేస్తూడ

విజయానికి కేకలు వేస్తూడఓటమికి నవ్వుకుంటూడపల్లె జీవితం సాదాసీదా ఆనందాన్ని సంక్రాంతి గుర్తు చేస్తుంది. మూడో రోజు కనుమ.వ్యవసాయానికి ప్రాణమైన పశువుల పండుగ.ఎద్దులకు పసుపు, కుంకుమ పెట్టి, పూలతో అలంకరించి పూజలు చేస్తారు.బండ్ల పందాలు, ఎద్దుల పోటీలు, పల్లె ఆటలుడగ్రామీణ క్రీడలకు కనుమ వేదిక. పశువులే రైతుకు ప్రాణమన్న భావన ఈ పండుగలో స్పష్టంగా కనిపిస్తుంది.

**భోగి మంటలు**

భోగి మంటలు.. భోగిళ్లు.. భోగభాగ్యాల భోగిళ్లతో ప్రారంభమవుతుంది సంక్రాంతి పండుగ. పాతకు పాతరేస్తూ కొత్తను ఆహ్వానించడం భోగి పండుగ లక్షణం. భోగిమంటల సారం. అందుకే పాత వస్తువులన్నీ భోగిమంటల్లో వేసేస్తారు. మనిషికి ప్రకృతి ఆరాధ్య దైవం. అందులోనూ సూర్యుడు అంటే ప్రత్యక్షదైవంగా చూస్తారు. అప్పటి వరకు నరాలను పిండే చలిని అనుభవిస్తూ వేడి కంటే వేడి కలిగించాలనే సూచికగా భోగిమంటను వేస్తారు. అంతేకాదు దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణంలోకి ప్రవేశించిన సందర్భంగా కావడంతో వేసవికి స్వాగతం పలికేదిగా కూడా భోగిమంటగా వర్ణిస్తారు. భోగి పండుగ రోజు తెలుగు లోగిళ్లలో ఎంతో సందడి ఉంటుంది. పుష్యమాసంలో వచ్చే పర్వదినం సంక్రాంతి. మకరంలోకి సూర్యుడు సంక్రమించిన సందర్భం.. మకర సంక్రాంతి. ప్రతి మాసంలో సంక్రమణం ఉన్నా పుష్యమాసంలో వచ్చే మకర సంక్రమణం అతి పవిత్రంగా భావిస్తారు. మకర సంక్రమణంతో సూర్యుడి గమనం దిశ మారుతుంది. అప్పటి వరకు దక్షిణ దిశగా నడచిన నడక ఉత్తర దిక్కుగా మళ్ళుతుంది. అందుకే ఆ రోజు నుండి ఆరు నెలలు ఉత్తరాయణం అంటారు. అంతకు ముందు ఆర్నెల్లు దక్షిణాయనం. దక్షిణాయణాన్ని పితృయానం అని, ఉత్తరాయణాన్ని దేవయానం అని చెబుతారు. అందుకనే ఈ రోజుని ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు.

**సంక్రాంతి రోజే అసలు పండుగ**

సంక్రాంతి రోజే అసలు పండుగ మొదలవుతుంది. తీపితో మొదలై అన్ని రకాల వంటలు చేసుకుంటారు. పిండి వంటలకు ప్రత్యేకత సంక్రాంతి. పితృదేవతలను తలచుకున్న రోజు కావడంతో ఆ రోజు సందడిగా పండుగ చేసుకుంటారు. గాలిపటాలు ఎగరవేస్తారు. ఎన్నో ఆటలు ఆడతారు. ఆడపిల్లలైతే ఉయ్యాలాటలు.. కోలాటాలు ఇంకా ఎన్నెన్నో చేస్తూ పండుగను ఆస్వాదిస్తారు. ఇక మూడో రోజు కనుమ.. పశువులను పూజించడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశం. తెలుగువారు పంట తరువాత గోవులకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. అందుకే గోవులను పూజించుకోవడం ద్వారా వారికి క్షేమం కలుగుతుందని నమ్మకం.కనుమ అంటే కాపరుల పండుగ.ఎద్దులకు పసుపు, కుంకుమ, గంటలు, రంగురంగుల వస్త్రాలతో అలంకరణ.బండ్ల పందాలు, పల్లె ఆటలు, పశుపూజలు గ్రామీణ సంప్రదాయాలకు ప్రాణం పోస్తాయి.వ్యవసాయ జీవనానికి పశువులే ప్రాణమన్న భావనకు కనుమ అద్దం పడుతుంది.

**నగరాలకు వెళ్లినా... పల్లె గుర్తు**

నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారంతా సంక్రాంతికి పల్లె బాట పట్టారు.బస్సులు, రైళ్లు కిటకిటలాడుతున్నాయి. పల్లె గడప తొక్కగానే మనసంతా తేలిపోతుంది. సంక్రాంతి ఒక్కరోజు పండుగ కాదుడఅది మన మూలాలను గుర్తు చేసే పండుగ. భోగి మంటల నుంచి కనుమ బండ్ల పందాల వరకూ సంక్రాంతి అంటే పల్లె జీవనానికి ఉత్సవం. యాంత్రిక జీవితం నడుమనూ మనిషిని మనిషిగా నిలబెట్టే పండుగ ఇది.

# అధికారిక జనాభా లెక్కల ప్రక్రియపై దృష్టి సారించాలి






ఒంగోలు, మేజర్‌న్యూస్ : అధికారికంగా జనాభా లెక్కల ప్రక్రియను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలపై దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ( ఇంచార్జి), సెన్సస్ డైరెక్టర్ నివాస్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటికే చేపట్టిన పైలెట్ ప్రాజెక్ట్ జనాభా గణనపై ఆరా తీయడంతో పాటు పూర్తిస్థాయిలో జనాభా లెక్కలు కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంపై పలు సూచనలు చేశారు. ఈసారి జనాభా లెక్కలను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, జియో మ్యాపింగ్ ఆధారంగా చేపట్టనున్నందున జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన జరిగినందున వాటి సరిహద్దులను నిర్ధారించడంతోపాటు సంబంధిత మ్యాప్‌ను ఈనెల 20వ తేదీ నాటికి ఢిల్లీ పంపించాలని చెప్పారు. జన గణన కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అనుసరించాల్సిన ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నివాస్ వివరించారు. కాగా, ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఉద్యోగుల ప్రమోషన్ల ప్రక్రియను కూడా ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రావత్ చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్తు అందించాలి

**మొదటి పేజీ తరువాయి** అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక విద్యుత్ అధికారికి ఒక లక్ష్యాన్ని



నిర్దేశించారు. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని దానికోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల సాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. పిఎం కుసుం పథకం అమలు కోసం కావలసిన భూములను సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, టి.వి.ఎస్.ఎన్ మూర్తి, ఎస్.ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోలాహలంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో ఫ్రెండ్స్ సర్కిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ కోలాహలంగా కొనసాగుతుంది. మంగళవారం జరిగిన పోటీలలో జడ్పీహెచ్ఎస్ కొప్పెరపాడు, కూకట్లపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ తలపడగా కొప్పెరపాడు జట్టు విజయం సాధించింది. కేపి డి కమాండర్స్,నెహ్రూ నగర్, జట్లు తల పడగా కెపిడి కమాండర్ జట్టు విజయం సాధించింది. కేఎంటి టైగర్స్, కేపిడి ఫ్రెండ్స్ తలపడగా కేపిడి ఫ్రెండ్స్ విజయం సాధించింది. కేపిడి బుల్స్ మస్తీ మక్కెన వారి పాలెం, తలపడగా కేపిడి బుల్స్ మస్తీ విజయం సాధించింది. గోకనకొండ జూనియర్స్ సెవెన్ రైటర్స్ కొమ్మలపాడు, తలపడగా సెవెన్ రైడర్స్ కొమ్మలపాడు విజయం సాధించింది.జెకె స్టార్స్ యూత్ ముప్పవరం,గోకనకొండ సీనియర్స్,తలపడగా గోకొనకుండా సీనియర్స్ విజయం సాధించింది.పూరి మెట్ల ఉప్పు మాగులూరు,తలపడగ పూరి మెట్ల జట్టు విజయం సాధించింది.పంగులూరు,స్కై యూత్ కోలలపూడి,తలపడగా స్కై యూత్ కోలలపూడి విజయం సాధించింది. కమిటీ సభ్యులు జీవరత్న,మునలయ్య, దమ్ము అంజయ్య, కొండలు పర్యవేక్షించగా, అంకమ్మరావు, పిచ్చయ్య, రాము, గోపి, దానా రావులు రెఫరీలుగా వ్యవహరించారు.



## వలిమా వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ తిరుమల కన్వెన్షన్ హాల్ నందు గిద్దలూరు హెడ్ కానిస్టేబుల్ షేక్ ఆకవీటి అబ్దుల్ సలీమ్ - సల్మా కుమారుని వలిమా వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వరుడు మొహమ్మద్ షాహిద్‌ని ఆశీర్వదించారు. వీరితో పాటు అంబవరం శ్రీనివాస్ రెడ్డి, బి.రామచంద్రా రెడ్డి, నారిశెట్టి వీరమ్మ, ఎలిశెట్టి వెంకటప్ప, పసుపులేటి శ్రీనివాస్, పోలేపల్లి నరేంద్ర, ఖాదర్ బాషా, మస్తాన్ వలి, రసూల్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: ఎస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్ : మండల ప్రజలందరికీ భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ భోగిపై ముప్పు మంటల్లా పాపాలు కాలిపోతూ మకర సంక్రాంతిలో సూర్యుడు కొత్త ఊర్జంతో మార్గదర్శకుడవుతూ, కనుమలో కుటుంబ ఐక్యతలు మిష్టమైన పండ్లలా పండుతూ మీ జీవితం సంతోష సమృద్ధిలతో నిండిపోవాలి పంచాంగ సంవత్సరం మీకు మంగళకరంగా ఉండాలిని పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని తెలియజేశారు.

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు - గాయం తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి మండల ంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాల తో సుఖసంతోషాలతో చల్లగా జీవించా లని పాడిపంటలతో చల్లని దీవెనలతో ఆనందంగా సంక్రా ంతి పండుగ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు: దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజలకు, నాయకులకు,అధికారులకు ప్రతిఒక్కరికీ తెలుగు సంప్రదాయాల పండుగ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలువుతున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అన్నారు.



## లారీ బోల్తా పడి 200 బాతులు మృతి

బల్లికురవ, మేజర్‌న్యూస్: బ్రతుకుతెరువు కోసం బాతులు మేపుకుంటూ జీవనం సాగించే బాతుల రైతులపై విధి కన్నెర్ర చేసింది. ఉభయగోదావరి జిల్లాల నుండి బాతుల రైతులు వరి కోతలు పూర్తయిన పిమ్మట జనవరి, ఫిబ్రవరి మాసాలలో ప్రకాశం జిల్లాకు బాతుల మేత కోసం వస్తుంటారు. ఈ క్రమంలో పలు ప్రమాదాలకు కూడా గురవుతుంటారు.అద్దంకి నార్కట్పల్లి రాష్ట్రీయ రహదారిపై మంగళవారం రాత్రి మండలంలోని కొప్పెరపాడు వద్ద బాతుల లారీ అదుపుతప్పి డివైడర్ను ఎక్కటంతో ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో 200 బాతులు మృతి చెందాయి. బాతుల రైతులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సర్వస్వం కోల్పోయిన కుటుంబ సభ్యులు, కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : నిజాంపట్నం గ్రామ దేవతలు మొగధారమ్మ తల్లి, నాంచారమ్మ తల్లి ఆశీస్సులతో ఈ నెల 13 నుంచి 14 వరకు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నారు.నిజాంపట్నం జడ్పీ హై స్కూల్ క్రీడా మైదానంలో జరగనున్న ఈ పోటీల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొనన్నున్నారు.ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులను రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ పరిచయం చేసుకొని, క్రీడల్లో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పాటిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడా ప్రతిభ వెలుగులోకి రావడానికి దోహదపడతాయని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, టీడీపీ నాయకులు నాయుడు నరసింహామూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షటిల్ బ్యాడ్మింటన్ సంక్రాంతి టోర్నమెంట్



వేటపాలెం, మేజర్ న్యూస్ : వేటపాలెం మండల కేంద్రంలో బి.బి.హెచ్. షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మెన్ డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను నిరంజన్, సుబ్బ నాగయ్య, మోహన రావులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ టోర్నమెంట్‌కు వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 60 జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.15,116, రెండో బహుమతి రూ.12,116, మూడో బహుమతి రూ.10,116, నాలుగో బహుమతి రూ.7, 116గా ప్రకటించారు. ఇతర విభాగాల్లోనూ బహుమతులు ఏర్పాటు చేశారు. 45 ఏళ్లకు పైబడిన ఆటగాళ్లకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరచడంతో టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది.

## పొట్లపాడు, పడమరలో 'పొలం పిలుస్తుంది'



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పొట్లపాడు, పడమర గంగవరం గ్రామాలలో మంగళవారం కురిచేడు మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఆ గ్రామ రైతులతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో పంట వేసినటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. అంతేగాక గ్రామంలో సాగు చేసినటువంటి పప్పు శనగ, కంది, పొగాకు పంటలను పరిశీలించడం జరిగింది, పప్పు శనగ పంట లో బెట్ట పరిస్థితులలో ఎకరాకు రెండు కేజీలు 13- 0- 45 నీటిలో కరిగే ఎరువు పిచికారి చేసుకోవాలని సూచించారు. కావున ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనటువంటి రైతులు మీ పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలిపారు.

## కాపు రాక్స్‌కు ఆకుపాటి పండుగ బహుమతి



పామూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా గోపాలపురంలో కాపు రాక్స్ ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ తమ కార్యాలయంలో మంగళవారం రూ.20,116లు అందజేశారు.



## స్నేహపోరులో రెవెన్యూ జట్టు విజయం

పామూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా నర్రమారెళ్ళ పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ స్మారక ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ క్రీడాస్ఫూర్తితో పాటు శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలనే లక్ష్యంతో రెవెన్యూ, పోలీస్ అధికారుల కోసం ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు ఆకర్షణగా నిలిచింది. మంగళవారం టోర్నమెంట్ చివరి రోజున రెవెన్యూ-పోలీస్ శాఖల మధ్య జరిగిన మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. 8 ఓవర్ల మ్యాచ్‌లో టాస్ గెలిచిన రెవెన్యూ జట్టు తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు నాయకత్వంలో ముందుగా బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడిన రెవెన్యూ జట్టు 69 పరుగులు సాధించి గట్టి లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్యం ఛేదించేందుకు ఎస్సై అనూక్ నాయకత్వంలో బరిలోకి దిగిన పోలీస్ జట్టు కట్టుదిట్టమైన రెవెన్యూ బౌలర్ల బౌలింగ్ తట్టుకోలేకపోయింది. 8 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 56 పరుగులకే పరిమితమై 13 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. రెవెన్యూ-పోలీస్ శాఖల మధ్య సాగిన ఈ స్నేహపోరును వీక్షించేందుకు గ్రామస్తులు, యువత భారీగా తరలివచ్చారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: పండుగ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, వారి కుటుంబ సభ్యులందరికీ కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ సందర్భంగా గత కష్టాలు బాధలను భోగిమంటల్లో అగ్నికి సమర్పించి రాబోయే ఉత్తరాయణంలో ప్రజల జీవితాల్లో భోగభాగ్యాలు ప్రసాదించాలని కోరారు. సంక్రాంతి రోజున ఇళ్ల ముందర రంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో ఘనంగా జరుపుకోవాలని, హరిదాసుల హరినామ కీర్తనలతో ప్రజలను భక్తిమార్గంలోకి మళ్లించాలని పేర్కొన్నారు. కనుమ పండుగ నాడు పంటలు చేతికి అందిన ఆనందంతో పశుపక్షాదులను పూజించి కుటుంబ సమేతంగా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని దారపనేని ఆకాంక్షించారు.

## నిషేధిత పందెల నిర్వాహకులపై చర్యలు తప్పవు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో సంక్రాంతి పండగ సందర్భంగా ఎవరైనా కోడి పందెములు, పేకాట వంటి చట్ట వ్యతిరేకమైన జూజలు నిర్వహించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మంగళవారం ఎస్సై మనిపాటి శివ తెలిపారు. అలాగే కురిచేడు మండల ప్రజలకు భోగి ,కనుమ, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఎస్సై మణిపాటి శివ తెలిపారు. పది రోజులు ముందు నుంచే కోడిపందాలు గతంలో నిర్వహించిన నిర్వాహకులకు పోలీస్ స్టేషన్ కు పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందని ఎలాంటి జూదాలు నిర్వహించవద్దని నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి ముందుగానే తెలియజేసినట్లు ఆయన తెలిపారు. అలాగే అనుమానిత స్థలాల్లో ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందని. డ్రోన్ల ద్వారా కొంత పర్యవేక్షణలో ఉన్నామని కానుక ఎక్కడ ఎలాంటి కోడిపందాలు గానీ పేకాట గానీ నిర్వహించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు గమనించి ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# డిజేఆర్ ట్రస్ట్ సంక్రాంతి సంబరాలు ప్రారంభం

**మినీ స్టేడియంలో తొలి రోజు పండుగ వాతావరణం - ముగ్గుల పోటీలకు విశేష స్పందన**

**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో డిజేఆర్ ట్రస్ట్ సంక్రాంతి సంబరాలు ప్రారంభం అయ్యాయి. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో మంగళవారం మినీ స్టేడియం ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో మహిళలు, యువతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 318 మందికి పైగా పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గులు పోటీ పోటీగా వేసి వారి అద్భుత ప్రతిభను కనబర్చారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఆయన సతీమణి దామచర్ల నాగ సత్యలు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి – వెండి పళ్లెం, ద్వితీయ బహుమతి – సింగిల్ డోర్ ఫ్రిడ్జ్, తృతీయ బహుమతి – టీవీను విజేతలకు అందజేసి అభినందించారు. అనంతరం వచ్చిన వారందరికి పండ్ల మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. ముందుగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే దామచర్ల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రన్న పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి: మంత్రి స్వామి

కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది టిడిపి హయాంలో జరిగిందని రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కొండేపిలో నియోజకవర్గ స్థాయి మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కొండేపి మండల పార్టీ అధ్యక్షులు వసంతరావు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ టీడీపీకి కార్యకర్తలే బలమన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తల కోసం యువనేత లోకేష్ ప్రమాద భీమా తీసుకొచ్చారన్నారు. ఏప్రిల్ మేలో జరిగే లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో టీడీపి జెండా ఎగిరే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కొండేపి నియోజకవర్గంలో అభివృద్ధి టిడిపి ప్రభుత్వం, దామచర్ల కుటుంబంతో జరిగిందని రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. కొండేపి నియోజకవర్గంలో దామచర్ల ఆంజనేయులు మంత్రిగా పనిచేసిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అంతకు ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు దామచర్ల ఆంజనేయులు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రూ.59.52 లక్షలు సీఎంఆర్ఎఫ్ పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: మొత్తం 91 మంది లబ్దిదారులకు రూ. 59.52 లక్షల విలువైన చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పేదలకు సంక్షేమాన్ని అందించడంలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచామన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధిలో భాగంగా అమరావతి రాజధానిని నిర్మించుకుంటున్నామని తెలిపారు. రాజధాని అమరావతి, రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ నేతల విమర్శలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. మాజీ డైరీ చైర్మన్ బాలిన రామసుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరి చిన్న, అల్లంనేని బ్రహ్మనంద స్వామి, గరిమిడి జగన్‌మోహన్‌రావు, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యెనికపాటి శ్రీనివాసరావు, యెనికపాటి కృష్ణమోహన్, గుడిబండ్ల చిన్న ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట: మంత్రి స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : వయో వృద్దులు, దివ్యాంగులు సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వయో వృద్దులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పునాయుడుపాలెంలో వయోవృద్దులు, దివ్యాంగులకు సీనియర్ సిటిజన్ కార్డులు, పిఎంజేవివై, యుడిఐడి కార్డులు మంత్రి స్వామి పంపిణీ చేశారు. అర్హులైన వారు ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కోరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి కూటమి కృషి

**గొట్టిపాటి - నారపుశెట్టి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులు**





దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబంలో సంక్రాంతి వెలుగులు నింపాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సాంప్రదాయాలకు దగ్గరగా ఉండాలని దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో గొట్టిపాటి - నారపుశెట్టి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు తిలకించి అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సిఐ రామారావు, ఎస్సై మురళి, తాళ్లూరు ఎస్సై మల్లిఖార్జునరావు, తహసీల్దార్ శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలలో గ్రామీణ యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలు బయటకు వస్తాయని ఎంతో ఉత్సాహంగా, ఉత్తేజంగా క్రికెట్ పోటీలలో పాల్గొన్న యువతను అభినందించారు. క్రికెట్ పోటీల్లోని విజేతలకు మొదట బహుమతి రూ.1.20 లక్షలు డాక్టర్ లక్ష్మీ దంపతులు అందజేశారు. ద్వితీయ బహుమతి 70 వేలు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అందజేశారు. తృతీయ బహుమతి 50 వేలు ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు అందజేశారు. నాలుగో బహుమతి 30 వేలు డిసి అధ్యక్షులు కంచుపాటి శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, పిడతల నెమిలయ్య, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, కంచుమాటి శ్రీనివాసరావు, ఎలుగొండ రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వర రావు, మోడీ వెంకటేశ్వర్లు, నాయకులు, కూటమి శ్రేణులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# వైభవంగా తిరుమంజన సేవ

**స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి శిద్దా దంపతులు**





చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి కాందూరి వారి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలోమాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు మరియు శిద్దా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవ తిరుమంజనం సేవ మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 16 నుండి ఈ నెల 15 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవ శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత మహోత్సవం సందర్భంగా మంగళవారం స్వామి వారికి కైంకర్య పోషకులు మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్నపన తిరుమంజన సేవ, ప్రత్యేక పూల అలంకారాలు,శ్రీ గోదాదేవి వ్రత మహోత్సవం అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు,వంశపారంపర్య ధర్మ కర్తలు కాందురి రవి రామానుజాచార్యులు స్థానా చార్యులు శ్రీమాన్ రామానుజాచార్యులు, అర్చక స్వాములు శిద్దా రాఘవరావు దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. శిద్దా రాఘవరావు దంపతులు ఆలయంలో వెంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరా చార్యులు, ప్రవచన కర్త పంచాంగం రామానుజా చార్యులు, శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు,విష్వక్షేణ ఆరాధన, తోమాల సేవ,సహస్ర నామార్చన, తిరుప్పావై సేవా కాలం,పాశురం సమర్పణ శిద్దా రాఘవరావు దంపతులు అత్యంత అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ జీర్ణోద్ధరణ ప్రధాన కైంకర్య పోషకులు శిద్దా హైమవతి శిద్దా వెంకటేశ్వర్లు, సతీమణి సూర్యకుమారి శిద్దా హనుమంతరావు, దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు ఆధ్వర్యంలో ధనుర్మాసం కార్యక్రమం నిర్వహించారు.ఆలయ జీర్ణోద్ధరణ శాశ్వత కైంకర్య పోషకులు శిద్దా హనుమంతరావు దంపతులు శిద్దా రాఘవ రావు దంపతులు,శిద్దా సుధీర్ కుమార్ కు నూతన వస్త్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలోశిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా భరత్ దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్ దంపతులు. శిద్దా సాయి బాబు, శిద్దా కాశీ,శిద్దా వెంకట ప్రసాద్, ,శిద్దా సురేష్,శిద్దా బాలాజీ,శిద్దా భరత్,కొప్పరావూరి ఉదయ్, చలువాది బదరి నారాయణ,కాట్రగడ్డ రమణయ్య,గ్రానైట్ వ్యాపార,వర్తక వాణిజ్య రంగాలకు చెందిన ప్రముఖులు, శిద్దా వారి కుటుంబ సభ్యులు,జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ. మావులేటి శివరామ్,కొండవీటి ఏడుకొండలు, తదితరులు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.ఆలయ సహకారకులు కోట బాలకృష్ణ రావు,,కొనిజేటి వెంకట సుబ్బారావు,పబ్బిశెట్టి శ్రీనివాసరావు,గుర్రం హరి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# ప్రమాదంలో జర్నలిస్టు ప్రశాంత్‌రాజు మృతి

బాపట్ల, మేజర్‌న్యూస్: విశాలాంధ్ర తెలుగు దినపత్రిక బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత్ రాజు (36) రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో మృతి చెందారు. సోమవారం విధులు పూర్తిచేసుకుని కర్లపాలెం లోని తన నివాసానికి టూవీలర్ పై వెళుతుండగా నల్లమోతు వారి పాలెం వద్ద తమిళనాడు నుండి పాలకొల్లు వెళుతున్న ఆక్వా సీడ్స్ లారీ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన తరువాత అదే మార్గంలో వెళుతున్న మరో రిపోర్టర్ బడుగు విజయ భరత్ ప్రమాదానికి గురైన ప్రశాంత్ ను 108 వాహనం ద్వారా బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సౌకర్యాలు లేని కారణంగా గుంటూరుకు తరలించాలని వైద్యులు తెలపడంతో అక్కడనుండి గుంటూరుకు తరలించే క్రమంలో రెండు గంటలపాటు కొన ఊపిరితో పోరాడి చివరకు చింతలపూడి పొన్నూరు మధ్యలో తుది శ్వాస విడిచారు. ప్రశాంత్ కు భార్య, ఒక పాప, బాబు ఉన్నారు. ప్రశాంత్ అకాల మరణం



కుటుంబాన్ని కలచివేయగా, జిల్లాలోని జర్నలిస్టుల లో విషాదం అలుముకుంది. ప్రశాంత్ మరణ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వందలాది మంది ప్రజలు, తోటి జర్నలిస్టులు తరలివచ్చారు. మంగళవారం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ పాత బస్టాండ్ చీలు రోడ్డు మీదగా కర్లపాలెం వరకు ప్రశాంత్ అంతిమయాత్ర కొనసాగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రశాంత్ మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసింది. బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియ, బాపట్ల తహసీల్దార్ షేక్ షలీమా ప్రశాంత్ భౌతికకాయంపై పూలమాలను ఉంచి నివాళులర్పించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ, వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి,మాజీ శాసనసభ్యులు అను సతీష్ ప్రభాకర్, జనసేన సీనియర్ నాయకులు విన్నకోట సురేష్, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ తరఫున ప్రశాంత్ మట్టి ఖర్చులకు 10వేలు, బాపట్ల నియోజకవర్గ ప్రెస్ క్లబ్ తరఫున 10వేలు ఇవ్వడం జరిగింది. ప్రశాంత్ గత సంవ త్సరం ఉత్తమ జర్నలిస్టుగా మాజీ భారత న్యాయ మూర్తి ఎన్.వెంకటరమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అభ్యుదయవాది ప్రశాంత్ రెండు దశాబ్దాలుగా సామాజిక సమస్యలపై కలం ద్వారా తన గళం వినిపించి ప్రజలకు చేరువయ్యాడని, చిన్న వయసులోనే మరణించడం బాధాకరమని సిపిఐ నాయకులు తన్నీరు సింగరకొండ, సిపిఐ ఎంఎల్ మేకల ప్రసాద్, బహుజన కెరటాలు పల్నాటి శ్రీరాములు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతిమ యాత్రలో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రశాంత్‌రాజు మృతిపై నాయకులు దిగ్బ్రాంతి

బాపట్ల, మేజర్‌న్యూస్: విశాలాంధ్ర జిల్లా బ్యూరో రిపోర్టర్ ప్రశాంత్ రాజు అకాల మరణం కేవలం ఒక జర్నలిస్టు మరణం కాదు, అది బాపట్ల జిల్లా ప్రజల గొంతుక మూగబోవడం అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రశాంత్ రాజు ఎప్పుడూ తన కలం ద్వారా సామాన్యుల సమస్యలనే ప్రధాన అజెండాగా మార్చుకున్నారని, ఆయన రాసిన ఎన్నో కథనాలు బాపట్ల పరిసర ప్రాంతాల్లో అధికారుల కళ్లు తెరిపించాయని సురేష్ కొనియాడారు. ప్రశాంత్ రాజు రోడ్డు ప్రమాదంలో ఒక నిబద్ధత గల జర్నలిస్టును కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రభుత్వం పత్రికా యాజమాన్యం తగిన విధంగా అండగా నిలవాలని విన్నకోట సురేష్ కోరారు. ఒక మంచి భవిష్యత్తు ఉన్న వ్యక్తి ఇలా చిన్న వయస్సులోనే ప్రమాదానికి గురై మరణించడం దురదృష్టకరమని, ప్రశాంత్ రాజు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు ఘన నివాళులర్పించారు.



## డివిజనల్ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి తనిఖీ

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ఈతేరు గ్రామపంచాయతీలో బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ అధికారి, సిహెచ్ విజయలక్ష్మి మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ాబౌజ ంష్ట్రవస నిర్వహణ పరిశీలించి నిర్వహణలో లేనందున పలు సూచనలు జారీ చేసి పూర్తి నిర్వహణలోకి తీసుకురమ్మని తెలియజేశారు. అలాగే గ్రామ పంచాయితీ రికార్డులు మరియు ఇంటి పన్ను వసూళ్ల సంబంధిత వివరాలు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేసి 15 రోజుల్లోపు సంబంధిత వివరాలు మొత్తం పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకుని ఉండమని మరల తనిఖీ నిమిత్తం రాగలనని పంచాయతీ కార్యదర్శి ఏ షణ్ముఖరావును ఆదేశించారు ఇందులో భాగంగా వారి వెంట సర్పంచ్ దమ్ము మార్తమ్మ గారు కలరు.



## ఏలేటిపాలెంలో ముగ్గుల పోటీలు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఏలేటిపా లెంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శోభాయాత్ర, ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పఠాన్ జాఫర్, డాక్టర్ కె. రాహుల్‌కుమార్, కొలసాని గంగాధరరావు, యల్లాప్రగడ సీతాపతి, ఆళ్ళ పూర్ణచంద్రరావు, శంకరరావు, లక్ష్మీదుర్గ, కైతేపల్లి వెంకటలక్ష్మి, చింతల ఆదిలక్ష్మి, కిశోర్, సత్యనారాయణ, మురలీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డైరీని అందజేసిన జనసేన మండల పార్టీ అధ్యక్షుడు



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా) జనసేన నాయకులు చల్లపల్లి ఏసోబు,జహీర్ కలిసి మండల తహసీల్దార్ దూళిపూడి వెంకటేశ్వరరావు కు స్వీట్ బాక్స్ డైరీ ని అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజానికి ముస్లింలు ఆదర్శవంతంగా నిలవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: జమ్మి యతులేమా సదస్సులో ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్లా బేగ. బాపట్ల జిల్లా పిట్టల వానిపాలెం మండలం సంగు పాలెం కోడూరు గ్రామంలో జమ్మియతు లేమా జిల్లా ముస్లింల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా బేక్ మాట్లాడుతూ భారతదేశంలోని ముస్లిలు అందరూ సమాజ శ్రేయస్సు కోసం ముందుకు రావాలని, ముస్లింస్ యొక్క ధర్మాన్ని అందరికీ తెలియపరుస్తూ ముస్లింల యొక్క వివాహాలలో డీజేలు పాటకచేరీలు డాన్సులు వంటివి పలు రకాల కార్యక్రమాలు నిషేధించు కొని వివాహాలు సాంప్రదాయపరంగా జరుపుకో వాలని అలాగే భారత దేశంలో నడపబడే మద్రాసాలు ఉర్దూ పాఠశాల ముస్లిం కళాశాల లో అన్నీ కూడా ప్రభుత్వ గుర్తింపు తీసుకొని నిర్వహించాలని ఆఫీసు మౌలానా కోర్సు సర్టిఫికెట్ లేని వారు మద్రాస్ స్థాపించకూడదని అర్హులు కానీ వారు మదరస వంటి నిర్వహిం చకూడదని ముస్లిం సాంప్రదాయాల గురించి మరియు సమాజంలో ముస్లింల యొక్క పాత్రను తెలియజేస్తూ, ముస్లిం యొక్క ధర్మం గురించి వివరించారు. ముస్లిం ధార్మిక అవగాహన సదస్సులో సుమారు 60 మంది పాల్గొన్నారు.

## పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని కుమ్మరగుంట వారి వీధిలో 16వ వార్డు కు చెందిన పద్మశాలీయ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. 16వ వార్డు సభ్యులు వంగర వీరయ్య, కౌతరపు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ సం దర్భంగా పోటీల అనంతరం వారు మాట్లాడు తూ ప్రథమ బహుమతిగా రూ 3000 లు ఖరీదు కలిగిన గిఫ్ట్ ను కలపాల మానసకు, టిడిపి నాయకుడు గాత్రం భావనారాయణ అందించారు. ద్వితీయ బహుమతిగా రూ 2000 ల గిఫ్టును గుద్దంటి విద్యా రానికి బుస్సా శంకర్ అందించారు,మూడో బహుమతిగా రూ 1000 ల గిఫ్ట్ ను తిరువీదుల జ్యోతికి, కౌతరపు పిచ్చి య్య శాస్త్రి అందించారు. నాలుగవ బహుమతిని జొన్నాదుల పద్మజ, ఐదవ బహుమతిని వంగర జయశ్రీ లు కైవసం చేసుకున్నారు. కౌతరపు భాస్కర్ సమకూర్చిన ప్రైజులను 30 మందికి కన్సోలేషన్ గా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుస్తులు దుప్పట్లు పంపిణీ



కారంచేడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని సిద్దార్థ వృద్ధాశ్రమం నందు లారస్ ల్యాబ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గోరంట్ల సీతారామాంజనేయులు ఆశ్రమంలోని 30 మంది వృద్ధులకు నూతన వస్త్రాలను దుప్ప ట్లను పంపిణీ చేశారు. వృద్ధుల ఆనందం కోసం వ్యయం చేయడంలో ఎంతో తృప్తిఉం టుందని అన్నారు. సంపాదించిన దానిలో కొంత సమాజం కోసం ఖర్చు చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నా రు.వారి తల్లిద ండ్రులు గోరంట్ల తిరుపతయ్య , విజయలక్ష్మిల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నూతన వస్త్రాలను దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు దగ్గుబాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కోసం సీతారా మాంజనేయులు చేస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్ర మంలోని వృద్ధులు సీతారామాంజ నేయు లకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో సీతారా మాంజనేయులు భార్య శశికళ, వెం కటేశ్వ రరావు, సరోజిని, గ్రామస్తులు పాల్గొన్నారు.



## లోలెవెల్ చప్టాతో వాహనదారుల ప్రజలు అవస్థలు

కారంచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామా లలో నిర్మించిన లో లెవెల్ చప్టా లతో ఆయా గ్రామాల ప్రజ లు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్వర్ణ పాలెం నుండి రంగప్ప నాయుడు వారి పాలెం కి వెళ్లే ప్రధాన రహదారి వద్ద ఉన్న లో లెవెల్ చప్టా పై నీళ్లు నిలిచి ఉండడంతో వాహనదారులు స్థానిక ప్రజలు ఈ మార్గం గుండా పయని ంచాలంటే నరకయాతనగా ఉందని అంటు న్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం గుండా పయనిస్తూ ఉంటాయని కొద్దిపాటి వర్షం కురిచిన చప్టా పైనుండి వరద నీరు ప్రవహిస్తుందని అంటున్నారు. ఇప్ప టికైనా సంబంధిత శాఖ అధికారులు నాయకులు స్పం దిం చి స్వర్ణ పాలెం వద్దగలలో లెవెల్ చప్టా స్థానంలో నూ తన బ్రిడ్జిని నిర్మించి ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.



## వెల్లటూరులో బొమ్మల కొలువు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలంలోని వెల్లటూరు గ్రామంలో నంబూరు రామ మనోహర్..పద్మజ గృహంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు.వెల్లటూరు భౌతిక స్వరూపంతో బొమ్మ లకులు ఏర్పాటు చేయటం సూపరు లను ఆకట్టుకుంది. ఈ బొమ్మల కొలువును చూసేందుకు గ్రామంలోని చిన్నారులు అధిక సంఖ్యలో విచ్చేసి బొమ్మల కొలువును వీక్షించారు.

# పోలీస్ స్టేషన్‌లో సంక్రాంతి సంబరాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని అతి ఘనంగా, సంప్రదాయబద్ధంగా సంబరాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ మొత్తం పండగ వాతావరణాన్ని తలపించేలా సుందరంగా అలంకరించబడింది. స్టేషన్ ముందుభాగంలో వివిధ రంగులతో ఆకట్టుకునే ముగ్గులు వేసి పండగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. చిన్నారులతో నిర్వహించిన కోలాట ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకోగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా వీక్షించారు. పోలీస్ స్టేషన్ ప్రవేశద్వారానికి అరటి కమ్మలు, మామిడి ఆకులతో గుమ్మాలు కట్టి సంప్రదాయ శైలిలో అలంకరణ చేశారు. విద్యుత్ దీపాల అలంకరణతో పోలీస్ స్టేషన్ ఆవరణ అంతా పండగ వెలుగులతో కళకళలాడింది. స్టేషన్ ఎదుట భోగిమంటలు నిర్వహించడంతో సంక్రాంతి సందడి మరింత ఉత్సాహంగా మారింది. అదేవిధంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన ఒంగోలు జాతి ఎద్దులను పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేకంగా ప్రదర్శించగా, వాటి అద్భుతమైన రూపాన్ని చూసి గ్రామస్తులు మంత్రముగ్ధులయ్యారు. వేటపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చి కోలాట ప్రదర్శనలు, రంగురంగుల ముగ్గులు, ఒంగోలు ఎద్దులను తిలకిస్తూ పండగ ఆనందాన్ని పంచుకున్నారు. పోలీసులు ఇంత చక్కగా, ప్రజలకు చేరువగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీస్ శాఖకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వేటపాలెం ఎస్సై జనార్ధన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించగా, పోలీస్ సిబ్బంది అంతా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు, అందంగా ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేశారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా పోలీస్ సిబ్బంది అంతా సంప్రదాయ తెల్ల పంచ, తెల్ల చొక్కా ధరించి ఆకర్షణీయంగా నిలిచారు. పోలీస్ స్టేషన్ మొత్తం గ్రామ పండగను తలపించేలా మారిందని, సంక్రాంతి పండగంతా వేటపాలెం పోలీస్ స్టేషన్‌లోనే ప్రత్యేక సందడి నెలకొందని గ్రామస్తులు పేర్కొన్నారు.



## ఎంపిడివో కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సాంప్రదాయ వస్త్రాలను ధరించారు. కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నేతాజీ మాట్లాడుతూ సంస్కృతికి చిహ్నం సంక్రాంతి పండుగ అని నాటి సంస్కృతి సాంప్రదాయాలు ఆ తరానికి కాకుండా నేటి తరానికి తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిచేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అని ఎమ్మార్వో నాగరాజు అన్నారు. అనంతరం పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఏ పి ఎం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మిరప పంటపై రైతులకు అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వర్జినేనివారి పాలెం గ్రామంలో మిరప పంటను మండల వ్యవసాయ శాఖ అధికారి విశ్వనాథ్ మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పంట నమోదు వ్యవసాయ యంత్ర కరణ వ్యాప్తందు రైతు నమోదు బిందు సైతం నందు రైతుల నమోదు చేసుకుని ప్రతి చీటిబొట్టు వ్యవసాయం నందు వినియోగించుకోవాలని రైతులకు సలహాల, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. సబ్సిడీ పథకం నందు రైతు నమోదు చేసే కార్యక్రమంపై ఏవో కాశీ విశ్వనాథ తెలిపారు.

## బిట్రగుంటను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామపంచాయతీని ఆదర్శంగా గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని డిప్యూటీ ఎంపీడీవో పి.సుబ్బారావు పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామ స్వచ్ఛభారత్ స్వచ్ఛ గ్రామం చేపట్టే కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంకు డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు సందర్శించారు పంచాయతీ కార్యదర్శులు కుర్చీలకే పరిమితం కాకూడదని గ్రామం ఎలా ఉంది ఏ సమస్యలు ఉన్నాయి. ఏ సమస్యలు తీర్చాం ఏ సమస్యలు తీర్చలేక పోతున్నా పెండింగ్లో ఏమున్నాయి అవి చేయగలుగుతామా లేమా మండల స్థాయి అధికారులతో పని సాధ్యపడుతుందా లేదా జిల్లా అధికారి దృష్టికి తీసుకుని వెళ్లాలా దృష్టి పెట్టాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు అయితే ఈ గ్రామం గత రెండు రోజుల నుంచి డిపిఓ ఆదేశాల మేరకు పంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి సమస్యలపై పరిష్కారంకు మార్గం చూపటం హర్షణీయమన్నారు. గ్రామంలో ఎవరు వచ్చినా ఆ సమస్యను విచారించి పనిచే యా టల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శులదే గుర్తుంచుకోండి అంటూ ఆయన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతి వీధిలో వీధిలైట్లు తప్పనిసరిగా రాత్రిపూట వెలగేలా బాధ్యత కూడా చూడాలి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## మద్యం తాగి వాహనాలు నడపరాదు: ఎస్ఐ కె.మాధవరావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ వేములపాడు రోడ్డు మార్గంలో మద్యం సేవించే వారికి అవగాహన కల్పించి వాహనాలను తనిఖీ నిర్వహించిన ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుట వలన ప్రమాదాలు గురవుతున్నాయని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు పొంది హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం డ్రింకింగ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఈ చలానా రాశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రయాణికులు, వాహనదారులు పాల్గొన్నారు.

## 23న జిల్లాస్థాయిలో మెగా జాబ్‌మేళా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ( ఏ.పీ.ఎస్. ఎస్. డి. సి.) ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ జిల్లాస్థాయిలో మెగా జాబు మేళా జరగనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె. రవితేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబు మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, అర్హత ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబు మేళాలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ఈ మెగా జాబు మేళాలో మదర్ సన్స్, మాస్టర్ మైండ్స్, ఎల్. ఒటి. కన్స్ట్రక్షన్, డి. మార్ట్, ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ ఒంటి పది కంపెనీలు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 500కు పైగా ఉద్యోగ ఖాళీలు కలవన్నారు. 11వేల నుండి 22 వేల రూపాయలు, వరకు ఉండగా కొన్ని కంపెనీలు ప్రోత్సహకాలు, ఇతర జీతభత్యాలు కూడా అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వివరాలకు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్లు 9963005209, ఏపీ.ఎస్.ఎస్. డి.సి. కమాండ్ కంట్రోల్ నెంబర్లు 9988853335, 8712655686, 8790118349, 8790117279ను సంప్రదించవలసినదిగా కోరారు. ఈ జాబు మేళా కు నిరుద్యోగ యువతీ, యువకులు తప్పక హాజరై తమ కెరీర్ కు మంచి అనుభవం కల్పించుకోవాలని ఆయన తెలిపారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పూసలపాడు గ్రామ పంట పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందడంతో పేకాట స్థావరంపై దాడులు చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్దనున్నటు టవంటి రూ.6600లు నగదు, వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో ఆధారపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## బొచ్చుల సోమయ్య అకాల మరణం పట్ల ఎమ్మెల్యే సంతాపం



వేటపాలెం మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బొచ్చుల వారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బొచ్చుల సోమయ్య అకాల మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించిన ఒక గొప్ప నాయకుడిని కోల్పోయామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బొచ్చుల సోమయ్య నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి అశ్రునివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టసమయంలో వారికి అండగా ఉండేందుకు రూ.50,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. బొచ్చుల సోమయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే మాలకొండయ్య పేర్కొన్నారు.



## గొర్ల బిక్షాలు సామ్రాజ్యం జ్ఞాపకార్థం దుప్పట్ల పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మేధా కాలేజ్ వద్ద బీసీ సంఘం నాయకులు గొర్ల శ్రీనివాసరావు తల్లిదండ్రులు గొర్ల బిక్షాలు సామ్రాజ్యం జ్ఞాపకార్థంగా పేదలకు దుప్పట్ల పంపిణీ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు చాలా పిల్ల ముప్పలలేని శ్రీనివాసరావు చేతులమీదుగా 120 మందికి దుప్పట్లు మరియు భోజనం ప్యాకెట్లను అందజేశారు. ఆయన ప్రసంగిస్తూ తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి గ్రామపంచాయతం నిరుపేదలకు దుప్పట్లో మరియు భోజనం అందించడం ఎంతో సంతోషం కరంగా ఉందని శ్రీనివాసుని ఆదర్శంగా తీసుకొని త్వరలో వారు కూడా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించబోతున్నామని తెలియజేశారు. కార్యక్రమం యొక్క ముఖ్య అతిథి అయిన గ్లోబల్ డయాగ్నోస్టిక్స్ ఎండి అండ్ ఫౌండర్ ఏం లక్ష్మణ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వైద్య శిబిరాలు నిర్వహిస్తుంటారని అలాంటి కార్యక్రమంలో తాము కూడా సేవలందిస్తూ వచ్చిన వారిలో వారి తల్లిదండ్రులను చూసుకుంటా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి ఏడుకొండలు విలియంబుత్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్ లివింగ్స్టన్ సిపిఎం జిల్లా జనరల్ సెక్రెటరీ గంగయ్య మాజీ కౌన్సిలర్ పులి వాసు. పాల్గొన్నారు.




## పారిశుధ్య కార్మికులకు ఆప్రాన్లు, రగ్గులు పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిజాంపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిజాంపట్నం గ్రామ పంచాయతీలో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఆప్రాన్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజాంపట్నం ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు ఆప్రాన్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, నాగిడి వెంకటేశ్వరరావు, ఆదిశేషు, మోపిదేవి వెంకటేశ్వరరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కే.గౌరీ శంకర్, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో కూలీలకు అన్యాయం జరిగితే ఊరుకోం

### తహశీల్దార్‌కి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ వినతి




కొండేపి, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకంలో కూలీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ హెచ్చరించారు. మీకోసంలో కొండేపి ఎమ్మార్వో శీలం శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి సతీష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లో పోరాడి కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుందని ఇది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదు భారత రాజ్యాంగ స్వయంగా హామీ ఇచ్చిన పని చేసే హక్కుకు ప్రతిరూపం అని గ్రామాల సుభిక్షం కోసం కాంగ్రెస్ పార్టీ ఆనాడు యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిష్ఠాత్మకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని నేడు ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గమైన ఆలోచనకి తెరలేపి ఈ పథకానికి సవరణ చేసి బివి రామ్ జి అనే పేరు పెట్టి ఉపాధి హామీ కూలీల హరించి వేస్తున్నాడని సతీష్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల కాంగ్రెస్ నాయకులు గంగుల పోలయ్య, కొండేపి కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జునరావు ఐలేటి మాధవరావు, ఉప్పుగుండూరు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి మహిళా మోర్చా ముగ్గుల పోటీలకు విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: బీజేపీ ప్రకాశం జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఎకెవికెలో సంక్రాంతి ముగ్గులు పోటీలు జిల్లా అధ్యక్షురాలు తీగల సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ కళా నైపుణ్యం ప్రదర్శించారు. సప్తవర్ణ శోభితంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన ఆల్ ఇండియా కళారంగం, పద్మశ్రీ డా. ఘంటసాల స్వరాంజలి సంగీత సాహిత్య సేవా సంస్థ అధ్యక్షురాలు డా. చల్లా నాగేశ్వరమ్మ, న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. వికసిత భారత్ థీమ్‌తో పోటీదారులు వేసిన ముగ్గులను విజేతలుగా ఎంపిక చేశారు. విజేతలకు రైస్ కుక్కర్లు, మరియు పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రశంసా బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గాం శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ నాయకురాలు జిల్లెళ్ళమూడి రమాదేవి, శారద, కుమారి, ఐ. సీతారామయ్య, కటా రాధ కృష్ణ, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా గరుడసేవ, నగర సంకీర్తన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రభాతబక్త సేవ సమాజం, వేణు గోపాలస్వామి కమిటి వారిచే చీమకుర్తి బస్టాండ్ సెంటర్లోని వేణుగోపాల స్వామి వారి దేవస్థానము నుండి స్వామి పరాంకుశం సాయి బట్టార్ వారి ఆద్యర్యములో ధనుర్మాసం సందర్భంగా గరుడ సేవా మరియు నగర సంకీర్తన అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో భారీగా భక్తులు హాజరయ్యారు.

## కందుల విగ్నేష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్




పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా ఏ. మారుతీరావు గారు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు,యువనేత కందుల విగ్నేష్‌రెడ్డిని మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ మారుతీరావు, విగ్నేష్ రెడ్డికి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ సమగ్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొదిలి నగర పంచాయతీలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలకు అందుతున్న కనీస సౌకర్యాలు, మరియు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనుల గురించి వారు చర్చించారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటం, డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పట్టణ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి, పారదర్శకమైన పాలన అందించాలని ఆయన కమిషనర్‌కు సూచించారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

### సిపిఎం నాయకులు వి.బాలకోటయ్య




గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ గిద్దలూరు శాఖ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బి.నర్సింలు అధ్యక్షతన జరిగింది సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు వి.బాలకోటయ్య పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సమస్యల పైన, విద్యార్థి సమస్యల పైన, కార్మిక సమస్యల పైన పోరాటం చేసే నాయకులపై పిడి యాక్టివ్ లాంటి చట్టాలు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అనకాపల్లి జిల్లా రైతు సంఘం నాయకులు ఎం.అప్పల నాయుడుపై పెట్టిన పీడీ యాక్ట్ చట్టాన్ని ఎత్తివేసి అప్పలనాయుడును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకుల పైన పెట్టిన పీడీ యాక్ట్ చట్టాన్ని ఎత్తివేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ దాకా సిపిఎం పార్టీ జాతీయస్థాయిలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు టీ.ఆవులయ్య డి.శ్రీను, కే.మహేశ్వరరావు, డివిఎన్ మూర్తి, బి.పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముప్పవరం హైస్కూల్లో వజ్రోత్సవ వేడుకలు

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని ముప్పవరం శ్రీ పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ హై స్కూల్ లో వజ్రోత్సవ సంవత్సరం సందర్భంగా పూర్వ విద్యార్థుల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని పూర్వ విద్యార్థుల సంఘ కార్యదర్శి డి వీరనారాయణ తెలిపారు . బుధవారం ఉదయం 10 గంటలకు పాఠశాల ప్రాంగణంలో గెట్ టుగెదర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పాఠశాలలో విద్య బోధించిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని పూర్వ విద్యార్థి సంఘ , వజ్రోత్సవ కమిటీ కార్యదర్శి డీ వీరనారాయణ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సర్వసభ్య సమావేశం

పంగులూరు, మేజర్‌న్యూస్:మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పూర్వ విద్యార్థి సంఘ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నామని పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్ష కార్యదర్శులు తల్లపనేని రామాంజనేయులు, బాచిన పూర్ణచంద్రరావు అన్నారు. ఈ సమావేశంలో గత సంవత్సరం పదవ తరగతి లో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## గద్దలగుంటలో ఘనంగా ముగ్గుల పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 24వ వార్షికోత్సవ సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముగ్గులు పోటీలు ఘనంగా జరిగాయి. ఈ ముగ్గుల పోటీల్లో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుపొందిన చింతల హిరణ్య, చీమల నాగమనస్విని, సాయి హార్థికలకు కన్సోలేషన్ బహుమతులు 15వ తేదీ సాయంత్రం జరుగునున్న సభా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా అందచేయనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఆరిగ శ్రీనివాస్ తెలిపారు. నేడు క్రీడలు, పాటల పోటీలు పరుగు పందెం స్లో సైక్లింగ్, డాన్స్, షటిల్, క్రికెట్ తదితర పోటీలు నిర్వహిస్తామని ఆసక్తి కలిగిన వారు ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన తెలిపారు. ముగ్గుల పోటీల న్యాయనిర్ణేతగా లక్ష్మీకుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గురునాధరావు, టిడిపి 32వ డివిజన్ అధ్యక్షులు ఆరిగ శంకర్, విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ ఈదుపల్లి అంకబాబు, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, అభివృద్ధి కమిటీ సభ్యులు ఈదుపల్లి కోటేశ్వరరావు, ఉమ్మడి శెట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మల్లెబోయిన



పామూరు, మేజర్‌న్యూస్: భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల సందర్భంగా టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను భోగిమంటల్లో అగ్నికి సమర్పించడం ద్వారా రాబోయే ఉత్తరాయణంలో భోగభాగ్యాలు అందాలన్నారు. భోగిమంటల వెలుగు ప్రతి ఇంటిలో సంతోషం, ఐక్యత, శ్రద్ధను నింపుతుందన్నారు. కనుమ పండుగనాడు పంటలు చేతికి అందిన ఆనందంతో పశుపక్షాదులను పూజిస్తూ, పెద్దలకు మొక్కులు చెల్లించి, కుటుంబ సమేతంగా, ఆనందభరితంగా పండుగలను జరుపుకోవాలని మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజలు ఆయు ఆరోగ్యాలతో పాడిపంటతో సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. సంక్రాంతి పర్వదినమున పురస్కరించుకొని జే పంగులూరు మండల పరిషత్ కార్యాలయం నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు వల్లిలతో ముగ్గులు వేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు,కుర్చీలాట నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మండల ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే స్వరూప రాణి, డిప్యూటీ ఎంపీడీవో కే సుమంత్, ఎంజీఓ పి శ్రీనివాసులురెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి తానికొండ రమేష్, మండలం ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, ఏపీవో కె. సంతోషం,కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు





రేపల్లె, మేజర్‌న్యూస్: నల్లూరిపాలెం చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ జన్మ దినోత్సవ వేడుకలు మంగళవారం అభిమానులు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు 10కేజీల కేక్ ను శివరామకృష్ణ కట్ చేసి అందరికీ పంచారు. శివరామకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శివరామకృష్ణ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆకాంక్షించారు. గ్రామస్తులు అభిమానుల నుంచి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలకు ఆయన స్పందిస్తూ అభినందనలు తెలిపిన వారందరికీ తాను హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

## 14 గ్రామాలలో రీసర్వే పూర్తి - తహసీల్దార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో బాగంగా చీమకుర్తి మండలంలో నేటి వరకు 14 గ్రామాలకు సంబంధించి భూముల రీసర్వే పూర్తి చేయడం జరిగింది. 10 గ్రామాలకు సంబందించిన పట్టా దారు పాసుపుస్తకాలను ప్రభుత్వ రాజముద్రతో ప్రభుత్వం మండలాలకు పంపించడం జరిగింది. సదరు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను తేది: 02.01.2026 నుండి 09.01.2026 వరకు గ్రామాల వారీగా గ్రామసభలను నిర్వహించి రైతు లకు పంపిణి చేయట జరిగింది. వాటిల్లో బండ్ల మూడి రంగసాయిపురం. పి.నాయుడు పాలెం .కాండూరి వారి అగ్రహారం, తొర్రగుడిపాడు,. గుండువారి లక్ష్మి పురం, పిడతలపూడి, భూసరపల్లి, రాజుపాలెం లక్ష్మీపురం, నేకునాంబాద్ గ్రామాలకు వచ్చియున్న పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేసియుండగా మిగిలిన 1.ఎర్రగుడి పాడు 2.మంచికలపాడు 3. పులికొండ 4. మైలవరం గ్రామాలకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం నుండి రావలసియున్నది. ఇప్పటి వరకు పంపిణీ చేసిన గ్రామాలలో కానీ మరియు పంపిణీ చేయవలసిన గ్రామాలలో గానీ పట్టాదారు పాసుపుస్తకాలలో జాయింట్ ఎల్.పి.ఎం.,లు మరియు రైతుల పేర్లు కానీ తండ్రి/ భర్త పేర్లు తప్పుగా నమోదై ఉన్నగానీ పట్టాదారు పాసుపుస్తకాలలో రైతు ఫోటో బదులు వేరొకరి ఫోటో ఉండుట కానీ మరియు రైతుల యొక్క ఆదార్ నెంబర్/మొబైల్ నెంబర్ కానీ లేకుండా ఉండుట లేక తప్పుగా నమోదై ఉన్నట్లయితే సంబందిత రైతులు గ్రామ సచివాలయములోని గ్రామ రెవిన్యూ అధికారిని గానీ విలేజ్ సర్వేయర్‌ను గానీ సంప్రదించి పట్టాదారు పాసుపుస్తకములను సరి చేయించుకొవలసినదిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ స్థాయి అధికారులు అయిన గ్రామ రెవిన్యూ అధికారులు మరియు విలేజ్ సర్వేయర్లు రైతుల సమస్యల పై స్పందించని యెడల మండల తహసిల్దార్ 928103 4445 ఫోన్ నెంబర్ ద్వారా కానీ నేరుగా కార్యాలయమునకు వచ్చి సంప్రదించిన యెడల సదరు సమస్యలపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవటం జరుగుతుందని మండల తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య తెలిపారు.

## దేశాయిపేట రామనగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

- రూ.18.50 లక్షలతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం దేశాయిపేట రామనగర్‌లో మండల ప్రజా పరిషత్ నిధులు రూ.5.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ.13 లక్షలతో చేపట్టనున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజలకు మరింత సౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సీతారామాంజనేయులు, కూటమి నాయకులు, వివిధ హొదాల్లో ఉన్న నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధుల్లో చెత్త, చెదారం లేకుండా జాగ్రత్తలు: డిపిఓ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : వీధుల్లో ఎక్కడా కూడా చెత్తా చెదారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిపిఓ వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారంస్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్తపట్నం గ్రామంలో పర్యటన చేయడం జరిగింది. గ్రామాలు పండగ వాతావరణం కలిగే విధంగా స్వచ్ఛ సంక్రాత్రి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా రూపుదిద్దుకోవాలని తెలియజేశారు. వీధి లైట్లు పరిశీలించడం జరిగింది ఎస్‌డబ్ల్యూ పిసి షెడ్యూలను విజిట్ చేసి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇంటి పన్ను వసూలు క్రమంగా చేయాలని తెలియజేశారు. సిఆర్పిల వ్యవస్థను సరిగా ఉపయోగించాలి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం విజిట్ చేసి వర్మీ ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు. పొడి చెత్తను విక్రయించి గ్రామ పంచాయతీకి నిధులు జమ చేయాలని ఆదేశించారు. వీధి దీపాలు ఎక్కడైనా రిపేర్ ఉన్నట్లయితే వెంటనే రిపేరు చేసి అన్ని దీపాలు వెలిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. శ్రీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఎన్ వేణు గోపాల్ కృష్ణ మూర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పవరం భూ సమస్యకు మంత్రి గొట్టిపాటి పరిష్కారం

### రిజిస్ట్రేషన్ జాబితాలోకి భూములు: తహసీల్దార్ సింగారావు

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని ముప్పవరం గ్రామంలోని ప్రజల భూమి గ్రామ కంఠంలో నిషేధిత భూముల జాబితా నుండి తొలగిస్తున్నామని తాసిల్దార్ సింగారావు తెలిపారు. మండలంలోని ముప్పవరం గ్రామంలోని గ్రామ ప్రజల భూ సమస్య పరిష్కరించాలని మార్టూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిషేధిత భూముల జాబితాలో ఉన్నందున క్రయ విక్రియాలు జరుగుటలేదని , ముప్పవరం గ్రామ కంఠం నుంచి తొలగించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు ఆధ్వర్యంలో గ్రామస్తులు సమస్యను విన్నవించారు. . 2015 నుండి గ్రామకంఠం నిషేధిత భూముల సర్వే నెంబర్ 247 ఉన్న 11.40 ఎకరాలు గత 14 సంవత్సరాలుగా అమ్మకాలు కొనుగోలు జరగడం లేదని,గ్రామ ప్రజలు ఇబ్బందుల్లో క్రయ విక్రయాలు సాదా అగ్రిమెంట్లు ద్వారా జరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని,రిజిస్ట్రేషన్లు జరగనందున ప్రభుత్వానికి రెవెన్యూ ఆదాయమునకు గండి పడింది అని సమస్యను , ఏడుకొండలు, గ్రామస్తులు మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ తాసిల్దార్ సింగారావు కు సమస్యను వెంటనే పరిష్కరించమని ఆదేశించారు. తాసిల్దార్ సమస్యను జిల్లా కలెక్టర్ రాంబాబు కు దృష్టికి తీసుకువెళ్లగా నివేదిక ను పంపించమని ఆదేశించి గా తాసిల్దార్ అద్దంకి ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న ద్వారా నివేదికను పంపించారు. మంత్రి రవికుమార్ ఆదేశాలతో తాసిల్దార్ సింగారావు చొరవతోముప్పవరం గ్రామస్తుల సమస్యను త్వరలోనే పరిష్కారం అవుతుంది. దీంతో ముప్పవరం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను తొలగిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు , నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, సమస్యను సత్వరంగా పరిష్కరించిన తాసిల్దార్ సింగారావు కు ముప్పవరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## పాసుపుస్తకాలు ప్రింటింగ్‌కు ముందుగానే దిద్దు బాట్లు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పరిధిలో గల భూములను భూ సమగ్ర సర్వే చేసినప్పటికీ పాసు పుస్తకాలు జారి కావడం లేదు.ప్రస్తుతం మొదటి విడతగా భూ సమగ్ర సర్వే చేసిన గ్రామాలకు పాస్ పుస్తకాలు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు సూచించారు.పాస్ పుస్తకంలో తండ్రి భర్త పేర్లు సక్రమంగా నమోదులు లేకుండా ఉండటం వలన ముఖ్యమంత్రి ఆయా జిల్లాకలెక్టర్ల సదస్సుల్లో చెప్పిన సమాచారం మేరకు ఆయా కలెక్టర్లు,జేసీలకు,ఆర్డిఓ లకు ఇచ్చిన సూచనల మేరకు రీసర్వ్ అయిన గ్రామాల పాస్ పుస్తకాల జారీలో ముందుగానే ఆయా గ్రామాల ఖాతాదారుల సమాచారాలను సరి పోల్చుకోవడం పట్ల ఆర్డిఓ రేపల్లె ఆయా మండలాల గ్రామాల్లోని వీఆర్వోలను ముందస్తుగా సమావేశపరచి అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ మేరకు మండలంలోని కోనేటి పురం గ్రామంలో రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు డిప్యూటీ తాసిల్దార్ అనగాని శాంత లక్ష్మి వీఆర్వోలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు: కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగు సంప్రదాయాలలో భాగంగా వస్తున్న సంక్రాంతి ప్రతి ఒక్కరికి జీవితాల్లో నూతన కాంతిని తీసుకరాగలదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. పాడి పంటలకు ఎటువంటి లోటు లేకుండా సస్యశ్యామలంగా రైతులందరు సుభిక్షంగా ఉంటూ మరెన్నో ఇలాంటి ఆనందోత్సవాలను జరుపుకోవాలని కోరుకుంటునట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరశీలకులు కదిరి బాబురావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమణీయమైన అనుభూతులను అందించాలని అవి మీ జీవితాల్లో వెల్లి విరియాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ పండుగను మీ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని అకాంక్షించారు.

## దిశ కమిటీ సభ్యుడుగా బద్దిపూడి మార్కు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చట్టుమడుగు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బద్దిపూడి మార్కు జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా బద్దిపూడి మార్కు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## భోగీ పండుగ శుభాకాంక్షలు: అప్పిశెట్టి ఉదయ్ శంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ ప్రజలకు, మార్కాపురం జిల్లా ప్రజలకు భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఈ భోగీ మీ కుటుంబాలలో భోగ భాగ్యలు, సుఖ సంతోషాలు తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ తరుపున గిద్దలూరు పట్టణ అధ్యక్షులుగా శుభాకాంక్షలు తెలియచేశారు.

## ప్రజలందరికీ మకరసంక్రాంతి శుభాకాంక్షలు




సిఎస్‌పురం, మేజర్ న్యూస్: మండల ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేస్తున్నట్లు పిఏసిఎస్ డైరెక్టర్ తోట నారాయణ, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు తోట చిన్నా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోగభాగ్యాలతో సంక్రాంతి సందడి ఆనందోత్సాహాలతో కమనీయ కనుమ పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని అదేవిధంగా ప్రజలు పాడిపంటలు సమృద్ధిగా కలిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంక్రాంతి వెలుగులు నింపాలని కోరుకుంటూ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తోట నారాయణ, తోట చిన్న అన్నారు.

సూర్య
www.suryaa.com



# శనగ రైతును ముంచిన బిజెపి పాలన విధానాలు

- క్వింటాకు రూ. 3 వేలు నష్టపరిహారం లేదా క్వింటా రూ. 10 వేలు చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- మీడియాతో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలతో దేశీయ శనగ రైతు జీవితాలు నిలువునా మునిగిపోతున్నాయని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని మల్లయ్యలింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ఒకపక్క శనగ పంటకు గిట్టుబాటు ధర లేక, కొనేవారు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం దిగుమతి శుంకాలను పూర్తిగా ఎత్తివేసి విదేశీ శనగ పంట దిగుమతికి బార్ల తలుపులు తెరిచిందన్నారు. రూ. 48వేల కోట్లు విదేశీ మార్కద్రవ్యం వెచ్చించి మరీ 73లక్షల టన్నుల విదేశీ శనగ పంటను దిగుమతి చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క కేవలం ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, కొండపి, ఒంగోలు నియోజకవర్గాల పరిధిలో గత రెండు సంవత్సరాలుగా 90 వేల టన్నుల శనగ పంట కొనే దిక్కు లేక కోల్డ్ స్టోరేజీలలో మూలుగుతుందన్నారు. 2025 నాటికి దేశంలోని రైతాంగ ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోడీ అందుకు విరుద్ధంగా వ్యాపారుల అడుగులకు మడుగులు ఒత్తుతూ దేశీయ రైతాంగాన్ని ఆత్మహత్య లకు ప్రేరేపించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ధ్వజమెత్తారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్య క్షులు జజ్జర జయంతి బాబు మాట్లాడుతూ దేశంలో పప్పు దినుసులు అధిక ఉత్పత్తి కారణంగానే ధరలు దక్కటం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొనటం సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మారెళ్ళ మారుతీరావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమరెడ్డి, ఏపీ రైతు సంఘం నాయకులు టీవీ శేషయ్య, కృష్ణ, చెరుకూరి వాసు, సుబ్బారెడ్డి, సాలార్ పాల్గొన్నారు.



## బాలాదిత్య, వర్షశ్రీలను ఆశీర్వదించిన మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బల్లికురవ క్లస్టర్ ఇంచార్జ్ మల్లీనీడి గోవిందరావు మనుమడు బాలాదిత్య,వర్ష శ్రీ లకు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభ ఆశీస్సులు అందజేశారు. చిన్నారుల నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమం బుధవారం జరగనుంది. అయితే మంత్రి గొట్టిపాటి ఆరోజు పాలనాపరమైన వ్యవహారాల్లో అందుబాటులో లేని కారణంగా మంగళవారం సాయంత్రం గుంటుపల్లిలోని గోవిందరావు నివాసానికి వెళ్లి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామంలోని వృద్ధులను ఆప్యాయంగా భుజాల మీద చేతులు వేసి ఒక క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నారో వృద్ధుల నోటి ద్వారా వివరాలు రాబట్టారు. మల్లినీడి మహేష్‌బాబు దంపతులను యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని తెదేపాకార్యకర్తలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బస్ స్టేషన్‌ను వినియోగంలోకి తెస్తాం

- ఆర్.ఎం సత్యనారాయణ



బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారి, అలంకారప్రాయంగా మిగిలిన బస్ స్టేషన్‌ను వినియోగంలోకి తెస్తామని ఒంగోలు ఆర్‌ఎం సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన బల్లికురవ బస్ స్టేషన్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హెూటల్ దుకాణాల వ్యర్థాలు, చికెన్ దుకాణాల వ్యర్థాలకు ఆవాసంగా మారి,ఆక్రమణలతో ఉనికి కోల్పోతున్న బస్ స్టేషన్‌ను పరిశీలించారు. బస్ స్టేషన్ను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, ఆక్రమణలను కూడా తొలగించి అభివృద్ధి చేస్తామని సత్యనారాయణ తెలిపారు. బల్లికురవ నుండి వెళ్లే ప్రతి ఆర్టీసీ సర్వీసు బస్ స్టేషన్ లోకి వెళ్లి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట అద్దంకి టీ.ఐ.టు వలి, సిబ్బంది ఉన్నారు.

## రైతులు పైర్లకు యూరియా అధికంగా వాడవద్దు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట, సోమవారిపేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభను ఉద్దేశించి రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంటపై అప్రమత్తంగా ఉండాలని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కందిపంట వేసిన రైతులు తమ రైతు సేవా కేంద్రంలో ప్రోక్యూర్మెంట్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు కంది యొక్క మద్దతు ధర కింటాకి 8000గా ప్రభుత్వ నిర్ణయించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట వ్యవస్థ విస్తరణ అధికారి పవన్ కుమార్, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

# మూడు రోజుల ముచ్చటైన పల్లె పండుగ సంక్రాంతి

సూర్యప్రతినిధి, ఒంగోలు

చెరుకు తీపి, కొత్త బియ్యం వాసన, ఆవుల గంటల మోగుడుడఇవన్నీ కలసి సంక్రాంతి పండుగకు మరోసారి గ్రామీణ జీవనానికి ప్రాణం పోశాయి. రైతుల కష్టానికి ప్రతిఫలంగా వచ్చిన పంటలతో ఇళ్లన్నీ ఆనందంతో నిండిపోయాయి. పట్టణాల నుంచి పల్లెలకు జనాలు పరుగులు తీయడంతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. చలి పొద్దులో మంటల వేడిడఇంటి ముందున ముగ్గుల అందండహరిదాసుల కీర్తనలు.. పొలాల్లో బంగారు పంటల మెరుపుడ భోగి నుంచి కనుమ వరకూ మూడు రోజుల పాటు పల్లెటూర్లలో జీవితం పండుగగా మారుతుంది. సంక్రాంతి అనేది కేవలం క్యాలెండర్‌లోని తేదీ కాదుడఅది రైతు గుండెకు నడిచే పండుగ, గ్రామీణ జీవనానికి ఊపిరి. పల్లెల్లో మట్టివాసనడ ఇంటింటా గొబ్బెమ్మల చిరునవ్వులుడ పొలాల్లో పంటల పండుగడభోగి నుంచి కనుమ వరకూ మూడు రోజుల పాటు పల్లెటూర్లలో జీవితం ఉత్సవమవుతుంది. సంక్రాంతి అంటే ఓ పండుగ కాదుడఅది రైతు జీవితానికి ప్రతిబింబం, గ్రామీణ సంస్కృతికి ప్రతిరూపం సంక్రాంతి పండుగ. ఉమ్మడి ప్రకాశం జిల్లా అంతటా పల్లెలకు పండుగ వెలుగులు నింపింది. నగరాల హడావుడిని వదిలి స్వగ్రామాలకు చేరుకున్న కుటుంబాలతో గ్రామాలు మళ్లీ ఊపిరి పీల్చుకున్నాయి.

సంక్రాంతి సంబరాలకు తొలి అడుగు భోగి. తెల్లవారుజామునే పల్లెల్లో భోగి మంటలు వెలుగుతాయి. ప్రతి మంట వెనుక ఓ ఆశ ఉంటుంది. పాత గడ్డలు, పగిలిన వస్తువులు మాత్రమే కాదుడపంటలపై వేసిన అప్పులు, కష్టాలు, కన్నీళ్లూ ఆ మంటల్లో కలిసిపోతాయని రైతు నమ్మకం. ఇళ్ల ముందు అందమైన ముగ్గులు, వాటిపై గొబ్బెమ్మలు–హరిదాసుల కీర్తనలు..పిల్లల చేతుల్లో నువ్వులుండలు, చెరకు ముక్కలుడ అమ్మల చేతుల నుంచి వచ్చే నెయ్యి వాసన పల్లెను పరిమళింపజేస్తుంది. భోగి అంటే శుభ్రత, శుద్ధి, శుభారంభం. భోగి తర్వాత వచ్చే రోజు సంక్రాంతి. రైతు జీవితంలో ఇదే అత్యంత గొప్ప రోజు. సూర్య భగవానుడికి పంటల తొలి ఫలాన్ని అర్పించి, భూమికి కృతజ్ఞతలు చెప్పే రోజు. కొత్త బియ్యంతో వండిన పొంగలి, పులిహోర, అరిసెలు, గారెలుడఇంటింటా విందు. పల్లె మొత్తం ఒక పెద్ద కుటుంబంలా మారుతుంది. గంగిరెద్దుల నాట్యం, హరిదాసుల కీర్తనలు, డప్పుల మోత సంక్రాంతి రోజున పల్లెలో



ప్రతి గడప పండుగే. పొలాల్లో నిలబడి రైతు తన పంటను చూసి గర్వంగా నిలుస్తాడు. ఏడాది కష్టం ఫలించిన ఆనందం ఆ చిరునవ్వులో కనిపిస్తుంది. పిల్లల పండుగ గాలిపటాల పండుగ.. సంక్రాంతి అంటే పిల్లల ప్రపంచం.ఆకాశమంతా రంగురంగుల గాలిపటాలు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పిల్లలే. గాలిపటాలు ఎగరేస్తూడ

విజయానికి కేకలు వేస్తూడఓటమికి నవ్వుకుంటూడపల్లె జీవితం సాదాసీదా ఆనందాన్ని సంక్రాంతి గుర్తు చేస్తుంది. మూడో రోజు కనుమ.వ్యవసాయానికి ప్రాణమైన పశువుల పండుగ.ఎద్దులకు పసుపు, కుంకుమ పెట్టి, పూలతో అలంకరించి పూజలు చేస్తారు.బండ్ల పందాలు, ఎద్దుల పోటీలు, పల్లె ఆటలుడగ్రామీణ క్రీడలకు కనుమ వేదిక. పశువులే రైతుకు ప్రాణమన్న భావన ఈ పండుగలో స్పష్టంగా కనిపిస్తుంది.

**భోగి మంటలు**

భోగి మంటలు.. బోగిళ్లు.. భోగభాగ్యాల భోగిళ్లతో ప్రారంభమవుతుంది సంక్రాంతి పండుగ. పాతకు పాతరేస్తూ కొత్తను ఆహ్వానించడం భోగి పండుగ లక్షణం. భోగిమంటల సారం. అందుకే పాత వస్తువులన్నీ భోగిమంటల్లో వేసేస్తారు. మనిషికి ప్రకృతి ఆరాధ్య దైవం. అందులోనూ సూర్యుడు అంటే ప్రత్యక్షదైవంగా చూస్తారు. అప్పటి వరకు నరాలను పిండే చలిని అనుభవిస్తూడ వేడి కంటే వేడి కలిగించాలనే సూచికగా భోగిమంటను వేస్తారు. అంతేకాదు దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణంలోకి ప్రవేశించిన సందర్భంగా కావడంతో వేసవికి స్వాగతం పలికేదిగా కూడా భోగిమంటగా వర్ణిస్తారు. భోగి పండుగ రోజు తెలుగు లోగిళ్లలో ఎంతో సందడి ఉంటుంది.

పుష్యమాసంలో వచ్చే పర్వదినం సంక్రాంతి. మకరంలో సుర్యుడు సంక్రమించిన సందర్భం.. మకర సంక్రాంతి. ప్రతీ మాసంలో సంక్రమణం ఉన్నా పుష్యమాసంలో వచ్చే మకర సంక్రమణం అతి పవిత్రంగా భావిస్తారు. మకర సంక్రమణంతో సూర్యుడి గమనం దిశ మారుతుంది. అప్పటి వరకు దక్షిణ దిశగా నడచిన నడక ఉత్తర దిక్కుగా మళుతుంది. అందుకే ఆ రోజు నుండి ఆరు నెలలు ఉత్తరాయణం అంటారు. అంతకు ముందు ఆర్నెల్లు దక్షిణాయనం. దక్షిణాయణాన్ని పితృయానం అని, ఉత్తరాయణాన్ని దేవయానం అని చెబుతారు. అందుకనే ఈ రోజుని ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు.

**సంక్రాంతి రోజే అసలు పండుగ**

సంక్రాంతి రోజే అసలు పండుగ మొదలవుతుంది. తీపితో మొదలై అన్ని రకాల వంటలు చేసుకుంటారు. పిండి వంటలకు ప్రత్యేకత సంక్రాంతి. పితృదేవతలను తలచుకున్న రోజు కావడంతో ఆ రోజు సందడిగా పండుగ చేసుకుంటారు. గాలిపటాలు ఎగరవేస్తారు. ఎన్నో ఆటలు ఆడతారు. ఆడపిల్లలైతే ఉయ్యాలాటలు.. కోలాటాలు ఇంకా ఎన్నెన్నో చేస్తూ పండుగను ఆస్వాదిస్తారు. ఇక మూడో రోజు కనుమ.. పశువులను పూజించడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశం. తెలుగువారు పంట తరువాత గోవులకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. అందుకే గోవులను పూజించుకోవడం ద్వారా వారికి క్షేమం కలుగుతుందని నమ్మకం.కనుమ అంటే కాపరుల పండుగ.ఎద్దులకు పసుపు, కుంకుమ, గంటలు, రంగురంగుల వస్త్రాలతో అలంకరణ.బండ్ల పందాలు, పల్లె ఆటలు, పశుపూజలు గ్రామీణ సంప్రదాయాలకు ప్రాణం పోస్తాయి.వ్యవసాయ జీవనానికి పశువులే ప్రాణమన్న భావనకు కనుమ అద్దం పడుతుంది.

**నగరాలకు వెళ్లినా... పల్లె గుర్తు**

నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారంతా సంక్రాంతికి పల్లె బాట పట్టారు.బస్సులు, రైళ్లు కిటకిటలాడుతున్నాయి. పల్లె గడప తొక్కగానే మనసంతా తేలిపోతుంది. సంక్రాంతి ఒక్కరోజు పండుగ కాదుడఅది మన మూలాలను గుర్తు చేసే పండుగ. భోగి మంటల నుంచి కనుమ బండ్ల పందాల వరకూ సంక్రాంతి అంటే పల్లె జీవనానికి ఉత్సవం. యాంత్రిక జీవితం నడుమనూ మనిషిని మనిషిగా నిలబెట్టే పండుగ ఇది.